జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 49 | విశాఖపట్నం, నవంబరు 2 సోమవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## రైతుల కోసం 1000 ఎఫ్‌పీఓలు:మోదీ



సమష్టిపూర్,నవంబర్ 1, ప్రజాపాలన :బీహార్ రైతుల కోసం 1000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనేజేషన్స్ (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని బీజేపీ నిర్ణయించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. వ్యవసాయ మౌలిక వసతుల కల్పనకు లక్ష కోట్ల రూపాయలతో నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారంలో భాగంగా సమస్తిపూర్ ర్యాలీలో మోదీ ఆదివారంనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మహా ఘట్ బంధన్'పై ఆయన విమర్శలు గుప్పించారు.మహా ఘట్‌బంధన్ ప్రతీ చర్య వ్యక్తిగత రాజకీయాలు, కుటుంబ ప్రయోజనాల పరంగానే ఉంటుందని మోదీ విమర్శించారు. ఒకవైపు ప్రజాస్వామ్యానికి ఎన్‌డీఏ కట్టుబడి ఉండగా, మరో వైపు పరివార్ తంత్ర ఘట్‌బంధన్ పూర్తిగా వ్యక్తిగత ప్రయోజనాలను ఆశిస్తోందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్'కు కట్టుబడి ఉంటుందన్నారు. మహాఘట్ బంధన్‌కు పేద ప్రజల పట్ల పట్టింపు లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే పేదల కార్డును బయటకు తీస్తుందని, ఎన్నికల తర్వాత కేవలం తమ కుటుంబ బాగోగులు మాత్రమే చూసుకుంటుందని అన్నారు. కుటుంబానికే పరిమితమయ్యే పార్టీలు మీకు ఏమి చేస్తాయి? తమ కోసం సొంత బంగ్లాలు కట్టుకుంటారు. లగ్జరీ కార్లు కొనుక్కుంటారు. తమ కుటుంబ సభ్యులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తారు. నితీష్ కుమార్ బంధువు ఒక్కరైనా రాజ్యసభకు వెళ్లారా? ప్రజాస్వామ్యం కోసం ఎవరైతే పనిచేస్తారో వారికి మాత్రమే ప్రజలు అవకాశమివ్వాలి' అని ర్యాలీకి హాజరైన వారిని ఉద్దేశించి ప్రధాని అన్నారు.సర్దార్ పటేల్‌ను కాంగ్రెస్ పార్టీ గుర్తుచేసుకోకపోవడంపై మాట్లాడుతూ, సర్దార్ పటేల్ అందరివాడని, గొప్ప దేశ భక్తుడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం తమ కుటుంబానికి మాత్రమే పరిమితమై శనివారంనాడు సర్దార్ పటేల్ జయంతిని విస్మరించిందని తప్పుపట్టారు. బీహార్ ప్రవిత్రమైన గడ్డ అని, ప్రపంచానికి ప్రజాస్వామ్య పాఠాలు నేర్పిందని ప్రధాని అన్నారు. మొదటి దశ పోలింగ్‌ను బట్టి బీహార్‌లో ఎన్డీయే క్లీన్‌స్వీప్ చేయనుందనే సంకేతాలు వెలువడ్డాయని చెప్పారు. కాగా, తొలి విడతలో అక్టోబర్ 28న 71 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగగా, తక్కిన 172 నియోజకవర్గాల్లో నవంబర్ 3, 7 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 10న ఫలితాలు వెలువడతాయి.

**లాంతర్ల పాలన వర్సెస్ ఎల్ఈడీ బల్బుల కాంతులు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిహార్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో ఆర్జేడీ కూటమిపై ఘాటైన విమర్శలు గుప్పిస్తున్నారు. ఆర్జేడీ నేతలు బినామీ ఆస్తులను కాపాడుకోవడానికే ప్రాధాన్యం ఇస్తారని ఆరోపించారు. అభివృద్ధి జరగాలంటే బీజేపీ–జేడీయూ–వీఐపీ–హెచ్ఏఎం కూటమిని గెలిపించాలని కోరారు. మోదీ మోతీహారిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పేదల కోసం ఎన్డీయే ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని చెప్పారు.

మిగతా 2లో..

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి:సీఎం



విశాఖపట్నం,నవంబర్ 1, ప్రజాపాలన : గాజువాక ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డీజీపీ, సీఎస్‌ని ఆదేశించారు. బాధితురాలు వరలక్ష్మి కుటుంబసభ్యులకు 10లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మహిళల భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని డీజీపీ, సీఎస్‌లను సీఎం జగన్ ఆదేశించారు. విద్యార్థినులందరూ దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. గాజువాకలోని శ్రీనగర్ సుందరయ్య కాలనీలో శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో ప్రేమోన్మాదం ఓ యువతి ప్రాణాలను బలిగొన్న విషయం తెలిసిందే. ఓ ప్రైవేట్ కాలేజీలో ఇటీవలే ఇంటర్ పూర్తి చేసుకున్న వరలక్ష్మి (17) అనే యువతిని చిట్టినాయుడు కాలనీకి చెందిన అఖిల్‌సాయి వెంకట్(21) ప్రేమ పేరుతో వేధించేవాడు. శనివారం రాత్రి రాము అనే స్నేహితుడితో కలిసి ఆమెకు ఫోన్‌చేసి సుందరయ్య కాలనీలోని సాయిబాబా ఆలయం వద్దకు రావాల్సిందిగా చెప్పాడు. అక్కడికి వచ్చిన యువతి ఎందుకు పిలిచావని అఖిల్‌సాయిని నిలదీయగా.. మాట్లాడాలి రా అంటూ తుప్పల్లోకి లాక్కెళ్లాడు. అక్కడి పరిస్థితిని చూసిన వరలక్ష్మి ఆలయం వద్దకు వెంటనే రావాలని తన అన్నకు ఫోన్ చేసి చెప్పగా.. కోపోద్రిక్తుడైన అఖిల్‌సాయి తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె మెడపై నరికాడు.

హోం మంత్రి మేకతోటి సుచరితకు ఆదేశం..

ఘటన తెలిసిన వెంటనే ఆదివారం ఉదయం సీఎస్, డీజీపీ, ఇంటలిజెన్స్ చీఫ్ నుంచి సీఎం జగన్ వివరాలను తెలుసుకున్నారు. వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించాలని హోం మంత్రి మేకతోటి సుచరిత, దిశ ప్రత్యేక అధికారులు కృతికాశుక్లా, దీపికా పాటిల్‌ను ఆదేశించారు. ప్రతి టీనేజ్ బాలిక మొదలు ప్రతి మహిళ వరకు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకునేలా వారిని ఎడ్యుకేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి పాఠశాలల్లో చదువుతున్న బాలికలు మొదలు కాలేజీ విద్యార్థినుల వరకు వందకు వంద శాతం ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరిగే నేరాలను అదుపు చేసే విధంగా పూర్తి స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫలానా వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి ముప్పు ఉందని బాలిక లేదా మహిళ ఏదైనా సమాచారం ఇస్తే ఏ మాత్రం ఉదాసీనంగా వ్యవహరించకుండా సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీచేశారు.

కాగా ఘటనలో ప్రధాన నిందితుడు అఖిల్‌సాయి ఆంధ్రా యూనివర్సిటీలో బీఎల్ చదువుతున్నాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ప్రేమోన్మాది అఖిల్ సాయి, రామును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నూతన చట్టాలతో.. దేశ పునాదులే దెబ్బతింటాయి:రాహుల్



న్యూఢిల్లీ,నవంబర్ 1, ప్రజాపాలన : మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలతో దేశం పునాదులు బలహీనపడతాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. వ్యవసాయ చట్టాలపై కేంద్రం పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చత్తీస్‌గఢ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. రైతులు, కూలీలు దేశానికి పునాదుల వంటివారని, పల్లెలు పట్టణాలకు పునాదులని, వాటికి రైతులు, కూలీలు పునాదులుగా ఉంటారన్నారు. ఈ వ్యవస్థను బలహీనం చేస్తే... మొత్తం వ్యవస్థే దెబ్బ తింటుందని హెచ్చరించారు. ఈ వ్యవస్థను కాపాడుకుంటూ పోతే... కేవలం వారిని మాత్రమే కాపాడినట్లు కాదని, దేశాన్ని కూడా కాపాడిన వారమవుతామని రాహుల్ పేర్కొన్నారు. అందుకే తాము కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.ప్రధాని మోదీ... వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని... నూతనంగా తీసుకొచ్చిన చట్టాలపై పునరాలోచిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కోవిడ్ కారణంగా రైతులు, కూలీలు, చిన్న పరిశ్రమలు చాలా ఇబ్బందులకు గురయ్యారని వాపోయారు. దేశంలోని రైతుల పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసని, రైతుల ఆత్మహత్యల గురించి ప్రతి రోజూ వార్తలు వింటూనే ఉన్నామన్నారు. అయినా సరే... దేశం ఏమనడం లేదని, కానీ.. కాంగ్రెస్ మాత్రం వాటిని అంగీకరించే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు. రైతులను, కార్మికులను, కూలీలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు శతధా ప్రయత్నిస్తుంటాయని రాహుల్ తెలిపారు.

## చిరాగ్ ప్రభావం శూన్యమే : రాజ్‌నాథ్



న్యూఢిల్లీ,నవంబర్ 1, ప్రజాపాలన : బిహార్ లో మళ్లీ ఎన్డీయే సర్కారే వస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపీ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావమూ చూపదని ఆయన స్పష్టం చేశారు. ఎల్జేపీతో ఎలాంటి రహస్య ఒప్పందమూ లేదని, తాము ఏం చేసినా బహిరంగంగానే... స్వచ్ఛంగానే చేస్తామని అన్నారు. చిరాగ్ పాశ్వాన్ వ్యక్తిగత కారణంగానే ఎన్డీయే కూటమి నుంచి బయటికి వెళ్లారని, ఆయన పార్టీ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావమూ చూపదని స్పష్టం చేశారు. చిరాగ్ కేవలం నితీశ్‌పైనే ఆరోపణలకు దిగుతున్నారని ప్రశ్నించగా.... రాజకీయాల్లో వ్యక్తిగత శత్రుత్వం ఏమాత్రం మంచిది కాదని, ఆరోగ్యకరమైన రాజకీయాలు కూడా కావని ఆయన స్పష్టం చేశారు. అలాంటి రాజకీయాలు చేయకూడదని, వ్యక్తిగతంగా తాను మాత్రం అలాంటి రాజకీయాలు చేయనని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## రతనాల సీమగా మార్చాలని పోలవరంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాం: బాబు



అమరావతి,నవంబర్ 1, ప్రజాపాలన : దేశంలో ఎక్కువ నీటి లభ్యత ఉన్న నది గోదావరి అని, తీవ్ర కరువుతో అల్లాడుతున్న రాయలసీమను రతనాల సీమగా మార్చాలని పోలవరంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 7లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. టీడీపీ హయాంలో పోలవరాన్ని 71 శాతం పూర్తిచేశామని స్పష్టం చేశారు. పోలవరం పనులు బాగున్నాయని అప్పట్లో నితిన్ గడ్కరీ అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కృష్ణా–గోదావరి నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీదేని చంద్రబాబు అన్నారు.పోలవరం ముంపు మండలాలను ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలిపారని చంద్రబాబు చెప్పారు. పోలవరాన్ని పూర్తిచేస్తామని యూపీఏ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇస్తామని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. పోలవరం నిర్మాణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికే అప్పగించాలని నీతి ఆయోగ్ సూచించిందన్నారు. విద్యుత్ కేంద్రం ఖర్చు మాత్రం తామే పెట్టుకుంటామని చెప్పామన్నారు. 2019లో రూ.55 వేల కోట్ల అంచనాలను సాంకేతిక సలహా కమిటీ ఆమోదించిందని, ఎంపీలు పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నలకు కేంద్రం ఇదే సమాధానం చెప్పిందన్నారు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ నిర్మాణ వ్యయం పెరగడం సహజమని చంద్రబాబు అన్నారు.

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మంత్రాలయం, ప్రజా పాలన :** మంత్రాలయం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా తుంగభద్ర నది తీరం లో దాదాపు రూ 2 కోట్ల రూపాయలతో జరుగుతున్న పుష్కర ఘాట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సంతమార్కెట్ ఘాట్ల దగ్గరి వెళ్లేందుకు వీలుగా ఉండే విధంగా దాదాపు రూ 50 లక్షలు, రాఘవేంద్ర పురం ప్రధాన రహదారి దగ్గర దాదాపు రూ 50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు, సుంకేశ్వరి గ్రామానికి వెళ్లే రహదారి కి రూ 50 లక్షలు మంజూరు కాగా పలు చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్ లో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు రాంపురం, 52 బసాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన ఫించన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పీఏ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సీఐ కృష్ణయ్య, ఎస్ఐ లు వేణు గోపాల్ రాజ్, బాబు, వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ టి. భీమయ్య, మాజీ ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, పులికుక్క రాఘవేంద్ర, నాయకులు జనార్దన్ రెడ్డి, శివ కుమార్, పరమేష్, వీరయ్య తదితరులు ఉన్నారు

# ప్రజల గుండెల్లో కొలువై ఉన్న వనమా చరితార్థుడు

**మద్దెల శివకుమార్**

**కొత్తగూడెం, నవంబర్ 1, ప్రజాపాలన :** రాజకీయమంటే సేవ అని అధికారం అంటే ప్రజల సంక్షేమం అని అను నిత్యం ప్రజలతో మమేకమై నిరంతర సేవా తత్పరుడు గా నిత్య కృషీవలుడు గా అపర భగీరథుడుగా అభివృద్ధి సాధకుడిగా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొంది అజాతశత్రువు గా అందరివాడుగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా కొలువై ఉన్న కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారు కారణజన్ముడని చరితార్థులు అని అభ్యుదయ కళా సేవ సమితి జిల్లా అధ్యక్షులు కవి సినీ గీత రచయిత సమాజ సేవకులు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారుజ 01. 11. 2020 నాడు శ్రీ వనమా గారి జన్మదినం సందర్భంగా మద్దెల తన బృందంతో వనం గారి గృహం లో శ్రీ వన మాను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రివర్యులు గా తిరిగి ఇప్పుడు ఎమ్మెల్యేగా కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలకు విశిష్టమైన సేవలం దిస్తూ ప్రజా సేవే పరమావధిగా నిష్కల్మష వాదిగా నిరాడంబరుడు గా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొంది కులమతాలకు అతీతంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చి దిద్దుతూ అందరి వాడిగా కీర్తించబడుతున్న శ్రీ వనమా ధన్య జీవి అని వారు వందేళ్లు కాదు వెయ్యేళ్లు జీవించాలని వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఇదేవిధంగా శ్రీ వనమా, పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు అనునిత్యం సేవలందించే ఆశాజ్యోతిగా నిలవాలని మద్దెల ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మరియు అల్లి శంకర్లు వనమా గారి పై రాసిన ప్రత్యేక గీతాన్ని హృద్యంగా ఆలపించి అందరినీ అలరించారు. శ్రీ వనమా గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మద్దెల తోబాటు సంఘ ప్రధాన కార్యదర్శి సింగర్ ఆఫ్ సింగరేణి అపర బాలు అల్లి శంకర్ సంఘం నాయకులు మంద హనుమంతు టి ధనరాజ్ చంద్రగిరి గోపీచంద్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని కోదాడ శ్రీనివాస్ ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రజాక్ ఆత్మీయ ఆస్థాన న్యాయవాది వెందు రాజమల్లు గౌరవాధ్యక్షులు నయీమ్ కురేషి గౌరవ సలహాదారులు సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ బొమ్మిడి మల్లికార్జున్ పిల్లి శ్రీను అంతోటి పాల్ మేదర వెంకట ముత్యం పి సురేందర్ లావుడియా సత్యనారాయణ కే నవతన్, శ్రీనివాస్ సర్పంచులు నగేష్ శోభన్ బాలాజీ గణేష్ మూడు బాలు మందావెంకన్న దుప్పల హరిబాబు మోదుగు రామకృష్ణ టీ జోసఫ్ స్టీవెన్ లాజరస్ తోట పాష అక్బర్ తదితరులు ఉన్నారు

# రైతుల కోసం 1000 ఎఫ్‌పీఓలు:మోదీ

(మొదటి పేజీ తరువాయి)

బిహార్‌లోని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రభుత్వం వలస కూలీలు, పేదల కోసం అనేక కార్యక్రమాల ను అమలు చేసిందని తెలిపారు. పేదల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ఆర్జేడీ నేతలు స్వార్థం కోసం వినియోగించుకున్నా రన్నారు. వాళ్ళు మళ్ళీ అధికారం లోకి వస్తే, ఆటవిక పాలన తిరిగి వస్తుందని హెచ్చరిం చారు. పేదల గురించి, ప్రజల గురించి ఆర్జేడీ నేతలు పట్టించుకోరని చెప్పారు. వాళ్ళు పట్టించుకుంటే బిహార్ అభివృద్ధి పథంలో వెనుకబడి ఉండేది కాదని తెలిపారు. లాంతర్ల పాలన తిరిగి రావాలనే ఆర్జేడీ నేతలు కోరుకుంటున్నారన్నారు. తాము మాత్రం ప్రజల ఇళ్ళలో ఎల్ఈడీ బల్బుల వెలుగులు నిండాలని కోరుకుంటున్నామని చెప్పారు. పంచదార మిల్లులు, పరిశ్రమలకు పెట్టింది పేరుగా ఉండే బిహార్‌లో ఆటవిక పాలన వల్ల అవన్నీ మూతపడిపోయాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో నక్సలైట్ల సానుభూతి పరులు, దేశాన్ని ముక్కలు చేయడం గురించి మాట్లాడినవాళ్ళు బిహార్‌లో ఆటవిక పాలనను మళ్ళీ తేవాలనుకుంటున్న వారితో చేతులు కలిపారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆత్మనిర్భర్ భారత్ పథకం వల్ల బిహార్‌కు కలిగే లాభాలను వివరించారు. బిహార్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడు తోందని చెప్పారు. ఈ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ 94 నియోజకవర్గాల్లో ఈ నెల 3న జరుగుతుంది. మూడో దశ పోలింగ్ ఈ నెల 7న జరుగుతుంది. ఓట్ల లెక్కింపు ఈ నెల 10న జరుగుతుంది.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

**– రాష్ట్ర చేనేత కార్పోరేషన్ కృష్ణాజిల్లా డైరెక్టర్ అర్చన**



**ఘంటశాల, ప్రజాపాలన:** అమరజీవి పొట్టి శ్రీరాములు అని రాష్ట్రచేనేత కార్పోరేషన్ కృష్ణాజిల్లా డైరెక్టర్ జంజనం అర్చన అదివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటశాల పంచాయతీ ఆవరణలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘంటశాల గ్రామ ప్రత్యేకాధికారి, యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర చేనేత కార్పోరేషన్ కృష్ణాజిల్లా డైరెక్టర్ జంజనం అర్చన హాజరై పంచాయితీ ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షను చేయబట్టే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందనీ, ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు త్యాగంను ఆదర్శంగా తీసుకుని యువత ముందుగకు సాగాలనీ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో పొట్టి శ్రీరాములకు చిత్రపటానికి యం.పి.డి.ఓ కె.వి.సుబ్బారావు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, యువనేత వేమూరి ప్రవీణ్, కమ్మా శ్రీహరి, ఈ.ఓ. బి.ఆర్జునరావు, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ నయూమ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## నేటి యువత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



**నకరికల్లు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లు లో నేటి యువత ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి నకరికల్లు మండలం ఎస్సై పి. ఉదయ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళు లర్పిస్తూ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్ర కోసం యాభై రెండు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరజీవి అయ్యారని మండుటెండను సైతం లెక్కచేయకుండా స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని ఇలాంటి నాయకులను భారతదేశంలో యువత ఆదర్శంగా తీసుకుని భారతదేశాన్ని ఉన్నత స్థానంలో నిలప వచ్చని ఆయన అకుంఠిత దీక్ష పట్టుదల ఉంటే ఎలాంటి విషయాలైన సాధించవచ్చని భాషా సంయుక్త రాష్ట్రాలకు మూలపురుషుడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కోటపాటి వీరాంజనేయులు రేవెల్లి వీరయ్య రేవల్ల శీను జవాజి వెంకటసుబ్బయ్య షేక్ నాగూర్ షేక్ మౌలాలి చల్ల శ్రీనివాసరావు బొక్క చిన్న గురువు కేబుల్ సుబ్బారెడ్డి డి సుభాని చట్టు బుజ్జి యా మర్తి రామంజి నియాజ్ నాగుల్ మీరా కాళంగి జ్వాల కాళంగి పూర్ణచంద్రరావు జూలకంటి సుబ్బారావు మైలవరపు కోటేశ్వరరావు భవనాశి కిషోర్ సైదా వలి రాజు ముజావర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణులను మోసం చేస్తుంది




**నరసరావుపేట. ప్రజాపాలన :** లివైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణులను పూర్తిగా విస్మరించిందని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. ఈరోజు నరసరావుపేట టీడీపీ కార్యాలయం లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యం లో నిరసన దీక్ష జరిగింది. బ్రాహ్మణ కార్పొరేషన్ కి 1000 కోట్లు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లిఅమరావతి లో టీడీపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి నూతన దేవాలయం కి 25 ఎకరాలు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం దానిని 5 ఎకరాలకు కుదించడం దారుణమని అన్నారు. లిఅమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల పై జరిగిన దాడులను ఖండించారు. కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి డా.చదలవాడ అరవింద బాబు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,జీవీ ఆంజినేయులు, నాసిర్ అహ్మద్,గొనుగుంట్ల కోటేశవరరావు,దారు నాయక్, నరసరావుపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఉదయ్ శ్రీ, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నేతక పద్మావతి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ శ్రీరామ మూర్తి, రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నాయకులు ఆంజనేయ శర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ కోట ప్రసాద్,శ్రీనివాస్ శర్మ, పాలపర్తి సుధీర్ పాల్గొన్నారు.లి

## డబ్బులివ్వలేదని యువకుడు ఆత్మహత్య



**ఘంటశాల, ప్రజాపాలన:** తండ్రి ఖర్చులకు డబ్బులివ్వలేదనీ మనస్థాపంతో ఓ యువకుడు మనస్థాపంతో ఉరివేసుకున్న సంఘటన మండల పరిదిలోని కొడాలి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై తలారి రామకృష్ణ అందించిన వివరాల మేరకు కొడాలి గ్రామానికి చెందిన పురుగుపాటి వరప్రసాదరెడ్డి కుమారుడు పురుగుపాటి సాయివెంకటకృష్ణారెడ్డి (21) ఖర్చుల నిమిత్తం తండ్రిని రూ. 2 వేలు అడగగా నిరాకరించటంతో మనస్థాపానికి గురైన సాయివెంకటకృష్ణారెడ్డి కోపంతో ఇంట్లోకి వెళ్ళి గడియ పెట్టుకుని ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సాయివెంకటకృష్ణారెడ్డి మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్డర్‌నిమిత్తం పంపటం జరిగిందనీ ఎస్సై తలారి రామకృష్ణ తెలిపారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**కారంపూడి, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ డాన్సర్స్, డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నిర్వహణ కళాకారుల సమావేశం పట్టణములోని స్థానిక వీరుల దేవాలయంలో మెగా డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ డాన్సర్స్, డైరెక్టర్స్ అసోసియేషన్ యూనియన్. సమావేశం పలువురు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల ఎందరో పేద కళాకారులు రోడ్డున పడ్డారని ప్రభుత్వం వారిని అన్ని రకాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని దేశానికి నూతన అధ్యాయానికి తెర లేపుతు ప్రజలని సరికొత్త లోకానికి తీసుకెళ్తు మొకనికి రంగుపూసుకొని ఉంటున్న వారి జీవితాల్లో మాత్రం చికటిగానే ఉంటున్నాయని అలాంటి వారి కోసం ప్రభుత్వాలు దాతలు ముందుకు వచ్చివారి కుటుంబాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని రోడ్డున పడిన వారికి ఉపాధి కల్పించాలని నెలకి పదివేలు చొప్పున పింఛన్ ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విన్నవించారు సమావేశానికి ముఖ్య అతిధిలుగా ప్రెసిడెంట్ ఎస్.లోకేష్, సెక్రటరీ టీ.వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అమర్, జాయింట్ సెక్రటరీ వై.దుర్గ, ట్రెజరర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లోమెగా డాన్స్ అకాడమీ కారంపూడి వారు మరియు ఆంధ్రప్రదేశ్ డాన్సర్స్ , డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## గిరిజన వ్యక్తి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు



**మరుపల్లి: నవంబర్ 1 ప్రజా పాలన :** మర్పల్లి మండల పరిధిలోని మారుమూల గ్రామానికి చెందిన పట్లూర్ తండా గ్రామానికి చెందిన ఇంటి పేరు భాను అశోక్ కోయిర్ మండల పరిధిలోని ఓ మారుమూల తండాలలో సంబంధించిన దంపతుల తల్లిదండ్రుల పెద్ద కుమార్తె మెగా వత్ అశోక్ అను బాయ్ కుమార్తెను ప్రధానం చేసుకున్నారు ప్రధానం చూసుకున్నారు ఈ కార్యక్రమంలో యాదయ్య ప్రభాకర్ సందీప్ మహేష్ శర్మ పాల్గొన్నారు

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
SNEHA MACS
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భగా
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం॥లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256,7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

# ఉపఎన్నికలకు దుబ్బాకలో పోటా పోటీ ప్రచారం

బాలాపూర్, ప్రజాపాలన : దుబ్బాక ఎన్నికల్లో పోటాపోటీ లో బిజెపి మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ తన కార్యకర్తలు యువకులు మేము సైతం అంటూ రఘునందన్ రావు చారిని గెలిపించాలని ఉద్దేశంతో తో వీధి వీధి తిరిగి ఓటర్లతో మాట్లాడి బిజెపి నియమ నిబంధనలు మోడీ పరిపాలన కేంద్రం నుంచి వచ్చే నిధులు ప్రజలకు వివరిస్తూ మెప్పించడంలో ముందడుగు ప్రతి ఒక్క ఓటర్లు అసెంబ్లీకి కమల నాథుడు గద్దె ఎక్కడం కంపల్సరీనీ దుబ్బాక ప్రజల్లో యువతీ యువకులు మహిళలు సురక్షితంగా జీవనం గడపటానికి శాశ్వతంగా నిర్ణయం తీసుకొని అసెంబ్లీకి కమలనాథునీ పంపించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కనుమరుగైంది, టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు చెప్పినవి నిలబెట్టుకోలేకపోయింది ని, దుబ్బాక ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో బిజెపిని గెలిపిస్తామని అన్నారు. ఎన్నికల ప్రచారానికి మహేశ్వరం నియోజకవర్గం నుండి ప్రచారంలో భాగంగా కార్యకర్తలు యువకులు కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, 29వ డివిజన్ కార్పొరేటర్



నీలా రవి నాయక్, కీసర గోవర్ధన్ రెడ్డి, బుచ్చి రాములు, మహిళలు, సుజాత, బిజెపి కార్పొరేటర్లు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా గూడ అంజయ్య జయంతి వేడుకలు



**జన్నారం, నవంబర్ 1 (ప్రజా పాలన) :** ప్రజాకవి గాయకులు స్వర్గీయ గూడ అంజన్న 65 వా జయంతి వేడుకలను మండల ఆదర్శ కళాబృందం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహ సమీపంలో గూడ అంజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ కళాబృందం సభ్యులు లింగంపల్లి రాజలింగం మాట్లాడుతూ ప్రజాకవి గూడ అంజన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని దండ పల్లి మండలం లో లింగాపూర్ గ్రామంలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. ఎన్నో సినిమాలకు పాటలు రచించి నా ఆయన మరణం మర్చిపోలేనిది అన్నారు. ఆయన జయంతిని వర్ధంతి నీ జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎందరివో విగ్రహాలు నెలకొల్పుతున్నారు అని గూడ అంజన్న విగ్రహం కూడా దండ పల్లి మండలం లో నెలకొల్పాలని అక్కడి మండల వాసులకు తెలియజేయడం జరిగింది అని అందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో పొంకల్ సర్పంచ్ జక్కు భూమేష్ తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజేశ్వర్ ఆదర్శ కళాబృందం సభ్యులు రాజు నాయక్ అల్ తాటి నరసయ్య దుమాల రమేష్ దుమాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎస్ బాధితుల సమస్యలు పరిష్కరించండి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1, ప్రజాపాలన :** విఆర్ఎస్ బాధితుల సమస్యలు పరిష్కరించారని పలువురు భాదితులు ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణి వ్యాప్తంగా 1997 నుండి 2001 సంవత్సరం వరకు మెడికల్ ఫిట్ అయిన విఆర్ఎస్ బాధిత కుటుంబాలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పీసీసీ అధికార ప్రతినిధి జాతీయ ఐఎన్టియుసి కార్యదర్శి జనక్ ప్రసాద్ కు ఆదివారం రోజున ఐఎన్టియుసి నస్పూర్ కార్యాలయం నందు విఆర్ఎస్ బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఎస్ బాధితులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విఆర్ఎస్ బాధితుల సమస్యలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.తమ సమస్యలను న్యాయబద్ధంగా, శాస్త్రబద్ధంగా పరిగణలోకి తీసుకొని ఉద్యోగాలు కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. అందుకే జాతీయ నాయకుల ఐఎన్టియుసి కార్యదర్శి జనక్ ప్రసాద్ ద్వారా వినతి పత్రం అందజేసినట్లు వివరించారు. మెడికల్ ఫిట్ ఆధారంగా వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. వినతిపత్రం కి సానుకూలంగా స్పందించారని త్వరలో సింగరేణి యాజమాన్యం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చూస్తాం అని వారికి హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరం నరేందర్ రెడ్డి, రసమల్ల రమేష్, మాదాసు రమేష్, జనార్దన్, మబ్బు శంకర్, పల్లె శ్రీనివాస్, కరెంగుల రమేష్, ఎండ్.సలీం, జాన్, నల్లెలి శ్రీనివాస్, ముదం శ్రీనివాస్, అన్నము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి పుస్తకాలు అందజేత



**వలిగొండ, ప్రజాపాలన :** మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయానికి ఉపాధ్యాయులు రచ్చ ప్రవీణ్ కుమార్ కరెంట్ అఫైర్స్, చరిత్ర, సాహిత్యం పుస్తకాలను గ్రంధాలయ చైర్మన్ పల్లెర్ల ప్రకాష్ కు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం ఇంచార్జ్ పిట్టల ఆంజనేయులు,నిరుడు కిష్టయ్య, పిట్టల పాండు, కౌడే మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## గౌడ్ సంఘానికి సహకరించాలని మంత్రికి వినతి



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అల్మాస్గూడ గ్రామానికి చెందిన గౌడ సంఘం కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు కలిసి మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి గౌడ సంఘం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని వినతి పత్రం సమర్పించారు. మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ రామిడీ రామ్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, గౌడ్ సంఘ సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా సి. శివప్రసాద్



**బాలాపూర్, ప్రజాపాలన :** మహేశ్వరం నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చిక్కుల శివప్రసాద్ నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అందజేశారు. చిక్కుల శివ ప్రసాద్ మాట్లాడు తూ తెలంగాణ ప్రజలకు టిఆర్ఎస్ బలోపేతానికి ఎంతో కృషి చేయడానికి అవకాశం, పదవి వచ్చిందంటే బాధ్యత పెరిగిందని భావించి మన ప్రభుత్వము సంక్షేమ పథకాలు, సబితమ్మ పరిపాలనలో ప్రజలకు ఏలాంటి డోకా లేకుండా అవగాహనతో పాటు యువతీ యువ కులను పాల్గొనేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ నాయ కులు కొత్త మనోహర్ రెడ్డి, జిల్లెల కృష్ణారెడ్డి, మరియు టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు చేయూతనందిస్తున్న జిఎంఆర్ ట్రస్టు చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి



**మేడిపల్లి, నంబర్1 (ప్రజాపాలన) :** ఉప్పల్ సర్కిల్లోని చిల్కానగర్ డివిజన్లో అఖండ భారత్ యూత్ ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు చేయూతగా జిఎంఆర్ ట్రస్టు చైర్మన్, టీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి తన వంతు సహాయంగా పేద ప్రజలకు భోజనం పంపిణీ చేస్తున్న యూత్ ఆర్గనైజేషన్ వారికి వ్యాన్ ను డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా యూత్ ఆర్గనైజేషన్ వారికి వ్యాన్ ను అందజేశారు. అనంతరం పేద ప్రజలకు భోజన ప్యాకెట్లను అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ పేద ప్రజలకు గుడి మధుసూదన్ రెడ్డి ఎన్నో ఉచిత సేవలు అందిస్తున్నారని తెలిపారు. వాటిలో ఉచిత వైకుంఠ రథం, బుక్స్ పంపిణీ, బ్యాగ్స్ పంపిణీ, రక్తదాన శిబిరం, చిలుకానగర్ కు మనిహారంగా గుట్ట పై అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని అందించడంతోపాటు నేడు అఖండ భారత్ యూత్ ఆర్గనైజేషన్ వారికి ఫుడ్ సర్వీస్ వ్యాన్ ను అందజేయడం శుభపరిణామం అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే గుడి మధుసూదన్ రెడ్డిని అభినందించారు. పేద ప్రజలకు సేవ చేసే వారికి భగవంతుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అదేవిధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి అఖండ భారత్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, జల్లి మోహన్, ఆకిటి బాల్ రెడ్డి, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్, రామ్ రెడ్డి, సకినాల ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, ఉమేష్ సింగ్, సంజయ్,విశ్వనాథ్, నత్తి, రామకృష్ణ, గోవర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అఖండ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శశిధర్,రాజు, నవీన్, వినయ్, సాయి, హరి, మహేష్, వినోద్, కళ్యాణ్, బబ్లు, కన్నా, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులో చేపపిల్లలను వదిలిన జడ్పీ చైర్మన్



**అశ్వరావుపేట, నవంబర్ 1, ప్రజా పాలన :** మండలం లోని పెద్దవాగు ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలిన జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తూ.గో తెలంగాణ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టినదని,మత్స్యకారులు చేపలను శ్రద్ధగా పెంచుకొని అభివృద్ధి చెందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో లో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి తాటి. వెంకటేశ్వర్లు ,ఎంపీపీ జల్లిపల్లి, శ్రీరామ్మూర్తి ,జెడ్పిటిసి సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి , మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, మండల సెక్రెటరీ బండారు శ్రీను, జిల్లా డైరెక్టర్ నిర్మల పుల్లారావు మండల కోఆర్డినేటర్ కాసాని చంద్రమోహన్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన విభాగం అధ్యక్షుడు మోటోరి మోహన్ మరియు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మరియు బీజర్ కమిటీకి హాజరైన స్వేరో ముఖ్యనాయకులు



**మర్పల్లి, నవంబర్ 1, ప్రజా పాలన :** మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో రెండు రోజుల క్రితం అంబేద్కర్ మరియు బీజర్ కమిటీ పనులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర జిల్లా నాయకులు స్వేరోస్. పరమేశ్వర్. ఆనంద్ పరిశీలించారు దాతలు కావాలి అశోక్ నడిమి దొడ్డి. బాబురావు. నిర్మాణం కోసం చేపడుతున్న పనులను పరిశీలించి తమ వంతు సహాయంగా తగినంత సహకారం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ ఆహ్వానిస్తామని రాష్ట్ర జిల్లా నాయకులు పలువురు అంబేద్కర్ మరియు బి జె ఆర్ విగ్రహాల సంబంధించిన పనుల కోసం తమ వంతు ఎంతగానో సాకారం చేసేందుకు సిద్ధంగా ఉన్న ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు. కె ప్రభాకర్ ఉపాధ్యక్షులు నారాయణ అనిల్ కుమార్ కావలి యాదయ్య ప్రధాన కార్యదర్శి నడిమి దొడ్డి యాదయ్య కోశాధికారి ధర్మ ది గోపాల్ స్పోర్ట్స్ పర్సన్ గోపాల్ కార్యదర్శి జి దేవకుమార్ సలహాదారులు కావాలి నరసింహులు కావాలి రాములు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజాపాలన) :** తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు ఆదివారం తృటిలో ప్రమాదం తప్పింది. గతంలో కూడా ఇదే బస్సుకు రెండు సార్లు ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. బషీరాబాద్ మండలం గంగ్వార్ వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. జీవన్గి నుండి తాండూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందు భాగం కమాన్ పట్టీలు విరిగి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంతో పెనుప్రమాదం నుంచి గట్టెక్కించించాడు. ఈ ఘటనలో కండక్టర్ తో సహా ముగ్గురు ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయని ప్రయాణీకులు అన్నారు. లక్ష్మమ్మ అనే మహిళ కాలు విరిగిందని చెబుతున్న ప్రయాణీకులు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 27 మంది ప్రయాణికులు ఉన్నారు. చికిత్స కోసం మహిళలను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఇదే బస్సు బషీరాబాద్ మండలం గోటికేకుర్దు వద్ద రెండు రోజుల క్రితం ప్రమాదానికి గురి కావడం విశేషం. ఆర్టీసి డిపో యాజమా న్యం ఆదాయం మీద చూపే ప్రేమ, తమ వాహనాలు ప్రయాణానికి అనుకూ లంగా ఉన్నవీ లేనివి చూడడంలో శ్రద్ధ పెట్టరని ప్రయాణీకులు ఆరోపిస్తు న్నారు. ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటమాడడం మంచి ఉద్దేశ్యం కాదని హెచ్చరిస్తున్నారు.

## అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ప్రారంభం



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ లో విశాఖ నగర్ లో త్రాగునీరు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ను పనులను ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి. ఆమె మాట్లాడుతూ.... ఈ పనులను ప్రారంభించి కాలని వాసులకు ఎప్పటికప్పుడు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని అన్నారు. గతంలో కురిసిన వర్షాలకు డ్రైనేజీలు రోడ్లు చాలా ఇబ్బంది గా ఉంది. తొందర్లోనే ఆ పనులన్నీ పూర్తి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు కాలనీ వాసులకు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, తెరాస కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 2, నవంబరు 2020


# ఐపిఎల్‌తో విశ్వమానవ తత్వం

%ఐపీఎల్‌ను ఆస్వాదిస్తున్న అభిమానులకు మత పట్టింపులు కూడా లేవు. విదేశీ క్రికెటర్లలో క్రిస్టియన్లు. ముస్లింలు కూడా చాలా మందే ఉన్నారు. మతాన్ని పట్టించుకోని ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ లాంటి దేశాల క్రికెటర్లు కూడా ఉన్నారు. అభిమానులు తమ ఆటగాడి ప్రతిభనే చూస్తున్నారు తప్ప మతం ఆధారంగా ఆదరించడం లేదు. పైపైన చూస్తే ఇదంతా చాలా సాదాసీదాగా కనిపిస్తున్నప్పటికీ, నిజంగా ఇది చాలా గొప్ప పరిణామం. ఎందరో తత్వవేత్తలు శతాబ్దాలుగా బోధిస్తున్న విశ్వమానవ తత్వమే ఇది. దేశాలుగా పిలవబడుతున్న భూభాగాలు, వాటికున్న సరిహద్దులు కేవలం సౌలభ్యం కోసం పెట్టుకున్నవే. ఇప్పుడున్న హద్దులు గతంలో ఉన్నవీ కాదు, భవిష్యత్తులో ఇలాగే ఉంటాయనీ లేదు. దేశాల మధ్య సరిహద్దులు మనుషులను విడదీసే విభజన రేఖలు కావద్దని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగోర్ ఏనాడో చెప్పాడు. జాతీయవాదం సంకుచితం కారాదని, స్వజాత్యభిమానం పరజాతి ద్వేషంగా మారరాదని ఠాగోర్ ఉద్బోధించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఎక్కువ ప్రభావం చూపే ఆటగాడు ఎవరు? అని స్పోర్ట్స్ ఛానల్ ఆన్‌లైన్ పోల్ నిర్వహిస్తే ఎక్కువ మంది ఎబి డివిలియర్స్ అని అభిప్రాయపడ్డారు. వర్తమాన భారతీయ క్రికెట్ హీరో విరాట్ కోహ్లీ కన్నా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన సౌతాఫ్రికా ఆటగాడు డివిలియర్స్‌కు భారతదేశంలో ఎక్కువ మంది అభిమానులున్నట్లు లెక్క తేలింది. ఒక్క బెంగళూరు విషయంలోనే కాదు. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్స్, రషీద్, రాజస్థాన్ రాయల్స్ జట్టులో స్టీవ్ స్మిత్, బెన్ స్టోక్స్, ఆర్చర్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో మోర్గాన్, నరేన్, రస్సెల్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌లో క్రిస్ గేల్, పూరన్ తదితర విదేశీ క్రికెటర్లే ప్రధాన ఆటగాళ్లు. వీళ్లకు భారతదేశంలో కోట్ల సంఖ్యలో అభిమానులున్నారు. భారతదేశానికి చెందిన బౌలర్ వేసే బంతులను డివిలియర్స్, వార్నర్, గేల్, ఫించ్, విలియమ్సన్, బెయిర్ స్టో, డికాక్, రసెల్ తదితర విదేశీ బ్యాట్స్‌మెన్ సిక్సర్లుగా మలిచినా సరే, భారతీయ క్రీడాభిమానులు ఎంజాయ్ చేస్తున్నారు. నరేన్, ఆర్చర్, బౌల్ట్, నోకియా తదితర విదేశీ బౌలర్ల బంతులకు భారతీయ క్రికెటర్లు ఔటైనా సరే అభిమానులు నొచ్చుకోవడం లేదు. ఐపిఎల్ మ్యాచులను దేశాల మధ్య జరిగే యుద్ధాల్లా చూడడం లేదు. ఇక తమ రాష్ట్ర జట్టు (నిజానికి కాదు కూడా, కేవలం పేర్లే) ఆడకున్నా సరే, అన్ని రాష్ట్రాల మధ్య జరిగే ఐపిఎల్ మ్యాచులను క్రికెట్ అభిమానులు ఆస్వాదిస్తున్నారు. ఏ జట్టులో అయినా సరే, మంచి ఆటగాళ్లుంటే చాలు వారి ప్రతిభా పాటవాలను అభిమానిస్తున్నారు. ఆడితే మా దేశ ఆటగాడే ఆడాలి. గెలిస్తే మా దేశమే గెలవాలి అనే మానసిక స్థితి నుంచి క్రికెట్ అభిమానులు బయట పడుతున్నారు. ఎవరు బాగా ఆడితే వారిని అభిమానించడం, ఎవరి వద్ద ప్రతిభ ఉంటే వారిని అభినందించే గుణాన్ని అలవరుచుకున్నారు. ఆడడం ఎలాగో ఆటగాళ్లు నేర్చుకున్నట్లే, చూడడం ఎలాగో అభిమానులు తెలుసుకున్నారు. తమ దేశానికి చెందిన క్రికెటర్లు ఇండియన్ ప్రీమియం లీగ్‌లో ఆడడం ఏంటని విదేశాలకు చెందిన క్రికెట్ అభిమానులు ప్రశ్నించడం లేదు. తమ రాష్ట్రానికి చెందిన క్రికెటర్లు వేరే రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం ఏంటని స్థానిక అభిమానులు విమర్శించడం లేదు. ఆటను ఆటగా మాత్రమే చూస్తున్నారు. ఇదంతా ఆటలో భాగమనే అర్థం చేసుకుంటున్నారు. క్రికెటర్లు కూడా గొప్ప క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారు. ఆటగాళ్లు అహాన్ని పక్కన పెట్టారు. ఆటకే (డబ్బులకు కూడా కావచ్చు) ప్రాధాన్యం ఇస్తున్నారు. తాము ఏ రాష్ట్రానికి, ఏ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాము? ఎవరి నాయకత్వంలో పనిచేస్తున్నాము? అనే విషయాలను పెద్దగా పట్టించుకోకపోవడం మనం గమనించవచ్చు. ఇంగ్లండుకు ప్రపంచకప్ అందించిన కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ మొన్నటి వరకు దినేష్ కార్తిక్ నాయకత్వంలో సాధారణ ఆటగాడిగా కోల్‌కతా జట్టులో కొనసాగాడు. న్యూజీలాండ్‌ను గొప్ప టీమ్‌గా తీర్చిదిద్ది ప్రపంచకప్ ఫైనల్‌కు చేర్చిన క్రికెట్ సెయింట్ కేన్ విలియమ్సన్ తనకన్నా తక్కువ ర్యాంకు ఆటగాడైన డేవిడ్ వార్నర్ నాయకత్వంలో హైదరాబాద్‌కు ఆడుతున్నాడు. ప్రపంచంలోనే నెంబర్ వన్ జట్టు అయిన ఆస్ట్రేలియాకు కెప్టెన్ అయిన ఆరొన్ ఫించ్ (టి20లో 3ర్యాంకు) తనకన్నా తక్కువ ర్యాంకు కలిగిన విరాట్ కోహ్లీ (టి20లో 9వ ర్యాంకు) నాయకత్వంలో బెంగుళూరుకు ఆడుతున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ క్వింటన్ డికాక్ ఇండియా జట్టు ఓపెనర్ రోహిత్ శర్మ నాయకత్వంలోని ముంబై ఇండియన్స్‌కు ఆడుతున్నాడు. ఇట్లాంటివి అనేక ఉదాహరణలున్నాయి. విదేశీ క్రికెటర్లు ఇండియన్ ప్రీమియమ్ లీగ్, భారతీయ కంపెనీలకు చెందిన లోగోలున్న జెర్సీలు ధరించి క్రికెట్ ఆడుతున్నా, సొంత దేశాల పేరు కూడా ఎక్కడా వారి జెర్సీలపై కనిపించకున్నా, ఆయా దేశాల క్రికెట్ అభిమానులు దాన్నో జాతి ద్రోహంగా చూడడం లేదు. ఏ దేశంలో ఏ జట్టు తరఫున ఆడుతున్నారు అని కాకుండా, ఎలా ఆడుతున్నారనేది మాత్రమే చూస్తున్నారు. ఢిల్లీకి చెందిన విరాట్ కోహ్లీ బెంగళూరుకు, బెంగళూరుకు చెందిన కెఎల్ రాహుల్ పంజాబ్‌కు, ముంబైకి చెందిన శ్రేయాస్ అయ్యర్ ఢిల్లీకి, చెన్నైకి చెందిన దినేశ్ కార్తిక్ కోల్‌కతా జట్లకు నాయకత్వం వహిస్తున్నారు. చాలా రాష్ట్రాల క్రీడాకారులు తమ రాష్ట్రానికి కాకుండా వేరే రాష్ట్రాల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఒక్కరంటే ఒక్కరు కూడా హైదరాబాద్ క్రికెటర్ ఆడడం లేదు. హైదరాబాద్ క్రికెటర్లలో రాయుడు చెన్నైకి, సిరాజ్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇవన్నీ పెద్ద విషయాలుగా క్రికెట్ అభిమానులు చూడడం లేదు. ఆటను ఆటగా చూడడమనే గొప్ప లక్షణం క్రికెట్ అభిమానులకు అబ్బింది. కష్టకాలం ఎదురైనప్పుడు తనకు హైదరాబాద్, భారత్ అభిమానులు అండగా నిలవడం ఎంతో ప్రేరణ ఇచ్చిందని డేవిడ్ వార్నర్ ఒక సందర్భంలో అన్నారు. ఒక దశలో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డే వెలివేసిన వార్నర్‌ను హైదరాబాద్ అక్కున చేర్చుకున్నది. లాక్‌డౌన్ సమయంలో తెలుగు పాటలకు వార్నర్ కుటుంబం వేసిన స్టెప్పులు హైదరాబాద్‌తో ఆయనకు పెరిగిన అనుబంధానికి ఓ నిదర్శనం. ఇలాంటి ఉదాహరణలు క్రికెట్లో మనకు అనేకం లభిస్తాయి. క్రికెట్‌ను ఆస్వాదిస్తున్న అభిమానులకు మత పట్టింపులు కూడా లేవు. విదేశీ క్రికెటర్లలో ఎక్కువ మంది క్రిస్టియన్లు. ముస్లింలు కూడా చాలా మందే ఉన్నారు. మతాన్ని పట్టించుకోని ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ లాంటి దేశాల క్రికెటర్లు కూడా ఉన్నారు. అభిమానులు తమ ఆటగాడి ప్రతిభనే చూస్తున్నారు తప్ప మతం ఆధారంగా ఆదరించడం లేదు. పైపైన చూస్తే ఇదంతా చాలా సాదాసీదాగా కనిపిస్తున్నప్పటికీ, నిజంగా ఇది చాలా గొప్ప పరిణామం. ఎందరో తత్వవేత్తలు శతాబ్దాలుగా బోధిస్తున్న విశ్వమానవ తత్వమే ఇది. దేశాలుగా పిలవబడుతున్న భూభాగాలు, వాటికున్న సరిహద్దులు కేవలం సౌలభ్యం కోసం పెట్టుకున్నవే. ఇప్పుడున్న హద్దులు గతంలో ఉన్నవీ కాదు, భవిష్యత్తులో ఇలాగే ఉంటాయనీ లేదు. దేశాల మధ్య సరిహద్దులు మనుషులను విడదీసే విభజన రేఖలు కావద్దని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగోర్ ఏనాడో చెప్పాడు. జాతీయవాదం సంకుచితం కారాదని, స్వజాత్యభిమానం పరజాతి ద్వేషంగా మారరాదని ఠాగోర్ ఉద్బోధించారు. ఒలంపిక్స్ క్రీడోత్సవాల లక్ష్యం కూడా అదే. వేర్వేరు రాజ్యాల పరిధిలోని ప్రజల్లో ఐకమత్యం పెంచడమే లక్ష్యంగా గ్రీకు రాజధాని ఏథెన్స్‌లో క్రీ.పూ.776లో ఒలంపిక్స్ ప్రారంభమయ్యాయి. కొన్ని శతాబ్దాల పాటు ప్రపంచంపై ప్రభావం చూపిన గ్రీకుల ఐక్యతకు వారి భాష, ఒడిస్సీ, ఇలియడ్ లాంటి పురాణ గాథలు ఎంత దోహదం చేశాయో నాలుగేళ్లకోసారి జరిగే ఒలింపిక్స్ కూడా అంత ఉపయోగపడ్డాయనేది చరిత్ర పాఠం. ఎవరికి వారు గిరిగీసుకుని కూర్చునే సరిహద్దులను చెరిపే గొప్ప లక్షణం క్రీడలకు ఉంటుంది. దేశాల మధ్య క్రీడలు జరిగితేనే అంతటి సౌభ్రాతృత్వం సాధ్యమైతే, దేశాలు, రాష్ట్రాలు అనే తేడా లేకుండా అంతా కలిసి ఆడితే ఎంతటి మార్పు వస్తుందో ఊహించడం కష్టమేమీ కాదు. నిజానికి విశ్వమానవులంతా ఒక్కటే. ఒకే తల్లిబిడ్డలుగా ప్రారంభమయిన మానవజాతి దేశాలుగా, మతాలుగా చీలికలు పేలికలై ఉంది. మళ్లీ ఎన్నటికైనా ఈ మానవాళి ప్రపంచ మానవాళిగా, అన్ని దేశాల పౌరులు ప్రపంచ పౌరులుగా ప్రవర్తించక తప్పదనేదే ఆశావహుల అంచనా. దీనికి తగ్గట్టుగానే రెండవ ప్రపంచయుద్ధం తర్వాత అనేక ప్రయత్నా లు ప్రారంభమయి, నేటికీ కొనసాగు తున్నాయి. 1940 దశకంలో అనేక దేశాలకు స్వాతంత్ర్యం రావడం వెనుక బ్రిటన్ పౌర సమాజంలో, రాజకీయ వ్యవస్థలో వచ్చిన విశ్వమానవతత్వం కూడా ప్రధాన కారణమే. పాకిస్థాన్ క్రికెటర్లను పక్కన బెట్టడం లాంటి కొన్ని సంకుచిత, రాజకీయ, భావోద్వేగ ప్రేరేపిత అంశాలున్నప్పటికీ ఐపిఎల్ క్రికెట్ లాంటి వినూత్న యత్నాలు విశ్వమానవతత్వం అనే భావనను విస్తృత పర్చడంలో తన వంతు పాత్రను పోషిస్తున్నాయి. ఇది మానవజాతి భవితకు మంచి శకునం. మనుషులు మట్టిని కాకుండా, తోటి మనుషులను ప్రేమించే మంచి రోజులు వస్తాయని ఆశిద్దాం.

# పోలవరంపై మోడీ సర్కారు బురిడీ-టిడిపి, వైసిపి గారడీ

అంతా గజ ఈతగాళ్లే గాని ఈదింది గజం కూడా లేదన్నట్టు తయారైంది పోలవరం ప్రాజెక్టు పరిస్థితి. కావడానికి జాతీయ ప్రాజెక్టు. కాని కేంద్రంలో ఘనత వహించిన నరేంద్ర మోడీ ప్రభుత్వ పెద్దలు, గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, ఈ ఏడాదిన్నరగా జగన్ ప్రభుత్వం పనుల వేగం, పూర్తయిన శాతం గురించి ఇచ్చిన చిత్రణకూ వాస్తవాలకూ పొంతన లేకుండా పోయింది. ఢిల్లీ పర్యటనల హడావుడి, వచ్చాక తాము సాధించిన దాని గురించిన గొప్పలకు లోటు లేకున్నా అసలైన ఆర్థికానికి వచ్చేసరికి నిధుల పీట ముడి మరింత బిగిసిందే గాని సడలింది లేదు. దీనిపై వైసిపి, టిడిపి ఒకరినొకరు నిందించుకుంటుంటే అసలు బాధ్యత వహించవలసిన మోడీ ప్రభుత్వం పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్టు తప్పించుకుంటున్నది. పోలవరం నిర్మాణంపై 2014 అంచనాల ప్రకారం రూ. 20 వేల కోట్ల పైచిలుకు ఖర్చులో ఇచ్చింది పోను ఇంకా రూ. నాలుగు వేల కోట్లు మాత్రమే వస్తాయంటున్నది. తర్వాత పెరిగిన ఖర్చుతో తమకు సంబంధం లేదని కేంద్రం కుండబద్దలు కొట్టింది. రాష్ట్రం గుండె బద్దలు కొట్టింది. ఈ కథాక్రమం చాలా పెద్దదీ, కుటిలమైందీ. నిర్వాసితులవుతున్న లక్షలాది మంది గిరిజనులు ఇతర పేదల పట్ల కాస్తయినా కనికరం లేని కర్కశ రాజకీయమది. 2014 నుంచి ఇప్పటివరకూ వినిపించిన తేదీలూ చూపించిన విదిలింపులూ పక్కన పెడితే ఈ విద్రోహగాథ విభజన చట్టం ఉల్లంఘనతోనే మొదలైంది. ప్రత్యేక హోదా వలె గాక పోలవరంను జాతీయ ప్రాజెక్టు హోదా కేంద్రం బాధ్యత ఆ చట్టంలోనే వుంది. అయినా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రత్యేక ప్రకటనలో నాల్గవ అంశంగా పోలవరం గురించి చెప్పారు.

**ప్యాకేజీలోనూ ఇదే మాట !**

ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎలో భాగస్వామిగా టిడిపి, రాష్ట్రంలో దాని నాయకత్వంలో బిజెపి అధికారం పంచుకున్నా పోలవరం అడుగు ముందుకు పడలేదు. కేంద్రం ఎప్పటికప్పుడు తాము నీటి పారుదల ప్రాజెక్టు నిర్మాణ భాగం మాత్రమే. అది కూడా 2014 నాటి అంచనాల ప్రకారం మాత్రమే భరిస్తానని చెబుతున్నా చంద్రబాబు ప్రభుత్వం మాట్లాడలేదు. ఆ మేరకైనా జరిగిందీ లేదు. ప్రత్యేక హోదా రెవెన్యూ లోటు భర్తీ, బుందేల్‌ఖండ్ ప్యాకేజి, వెనకబడిన జిల్లాల నిధులు, పోలవరం అన్నీ మాటలకే పరిమితమైనా ప్రచారానికి లోటు లేకపోయింది. ప్రతిపక్షాల విమర్శలు, ప్రజాసంఘాల ఆందోళనల తర్వాతే 2016 చివరి పాదంలో హడావుడి పెరిగింది. ఆ ఏడాది సెప్టెంబరు 8 అర్ధరాత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించిన ప్యాకేజీలో ఇలా వుంది: పోలవరం ప్రాజెక్టు ఖర్చు భరిస్తాం. అది కూడా విదేశీ అప్పు తెచ్చుకుంటే తిరిగి చెల్లించడం కాని, నిర్మాణం కాని రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. నివేదికలు అందిన మేరకు చెల్లింపులు చేస్తుంటాం-జల వనరుల మంత్రిత్వశాఖ నుంచి 2016 డిసెంబరు 23న జాతీయ జల వనరుల వృద్ధి సంస్థ (ఎడబ్ల్యుడిఎ)కు పంపిన వర్తమానంలో నీటి పారుదల వ్యయానికి మాత్రమే పరిమితమై వాస్తవిక ప్రగతి ఆధారంగా తనిఖీ జరిగి సర్టిఫికెట్టు వచ్చాకే చెల్లింపులు చేయాలని స్పష్టంగా వుంది. క్యాబినెట్ ఆమోదించిన, రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన షెడ్యూలు ప్రకారమే నిర్మాణం పూర్తికావాలని చెప్పింది. నిధులు అందిన తర్వాత 18 మాసాల లోగా ఆడిట్ నివేదికలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర భ్రుత్వంపై వుంటుంది. ముందుగా అనుమతి తీసుకోకుండా వ్యయం పెంచడం అనుమతించబడదు. అప్పులపై వడ్డీలు కట్టాల్సి వుంటుంది గనక సరిగ్గా సమయంలోనే నిధులు విడుదల అవుతాయని స్పష్టం చేసింది. ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్దత కల్పించే పేరుతో 2017 మార్చి 15న కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంలోనూ ఈ విషయం స్పష్టంగా వుంది.

**చారిత్రాత్మకమన్న చంద్రబాబు**

ఇన్ని మతలబులు వున్నప్పటికీ చంద్రబాబు నాయుడు పోలవరం నిర్ణయం అపూర్వమనీ చారిత్రాత్మకమనీ పొగిడారు. గుజరాత్, మహారాష్ట్రలకు భారీగా నిధులు మరలించి పోలవరం కోసం తొలిసారి రూ. మూడు వేల కోట్ల లోపు విదిలిస్తే 'ఇది నా జీవితంలో మర్చిపోలేని రోజు' అని సెంటిమెంటు కురిపించారు. క్రికెటర్ల బహుమతి మొత్తం లాగా భారీ చెక్కుపై సొమ్ము తీసుకుని రాష్ట్రాన్ని తక్కువ చేశారు. సోమవారం పోలవారం అనీ సమీక్షల సందడి పెంచారు. కాని రూ. 55 వేల కోట్ల మేరకు సవరించిన ప్రాజెక్టు వ్యయం అంచనా 2017 ఆగష్టు నాటికి గాని పంపినా ఎలాంటి ఆమోదం రాలేదు. అయినా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలనేది చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా వుండిపోయింది. పాత కాంట్రాక్టరు వేగంగా పనిచేయడం లేదనే విమర్శ మొదలుపెట్టింది. కాంగ్రెస్ లోనూ టిడిపి లోనూ ఎం.పి గా వున్న రాయపాటి సాంబశివరావు రష్యాకు చెందిన 'ట్రాన్స్‌ట్రారు' కంపెనీతో ముడి వేసుకుని అంతర్జాతీయ కోటాలో టెండరు సంపాదించారు గాని పని మాత్రం చెల్లింపులు రాలేదంటూ మందకొడిగా నడిపించారు. లాభదాయకంగా చేయగల మట్టిపని తర్వాత కాంక్రీటు దశకు వచ్చేసరికి చేతులెత్తేశారు. వారిని మార్చడానికి కేంద్రం ఒప్పుకోలేదని సబ్ కాంట్రాక్టరును నియమించేందుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం చేసింది. దీనిపై ప్రత్యేకంగా చంద్రబాబు నాసిక్ వెళ్లి కేంద్ర నీటి పారుదల మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి వచ్చారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రచారం వస్తుంది గనక పాత రేటుకే చేసేందుకు 'నవయుగ' ఒప్పుకుందని చంద్రబాబు ధన్యవాదాలు చెప్పినా విద్యుత్ కేంద్ర నిర్మాణంలో ఎక్కువ లాభం వచ్చేలా సర్దుబాటు చేశారు. ఆ సమయంలో ఎక్కువగా కేంద్రీకరించిన పట్టిసీమ, పురుషోత్తమపట్నం నిర్మాణం నిధుల మళ్లింపు అని బిజెపి నేతలు విమర్శించారు. పునరావాస వ్యయం ఎక్కువ చూపించి టిడిపి నేతలు కాజేస్తున్నారనీ వైసిపి, బిజెపి ఆరోపణలు కురిపిస్తూ వచ్చాయి. ఇన్నిటి మధ్యనా బిజెపి తోనే నడిచిన టిడిపి తీరా ఎన్నికలు దగ్గర పడ్డాకే పోలవరంకు సహాయం రాలేదని పల్లవి పున:ప్రారంభించింది. 2019 ఫిబ్రవరిలో చంద్రబాబు దీక్ష తతంగం తలపెడితే కేంద్రం పెంచిన వ్యయం రూ. 47 వేల కోట్ల మేర్లకు అంగీకరిస్తున్నట్టు ఒక సూచన వదిలింది. అదే ఘనత అని టిడిపి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు వంటి వారు చెబుతుంటారు గాని తుది నిర్ణయం జరిగిందా అనేది చెప్పరు. ఇప్పటికైనా తమకు ఏదైనా లిఖిత పూర్వక సమాచారం వచ్చిందేమో చెబితే బావుంటుంది. ఇందుకు సంబంధించి ఇంకా చాలా ముందు వెనకలూ వివాదాల వివరాలున్నా స్థలాభావం అడ్డు వస్తుంది.

**వైసిపి హయాంలోనూ అదే తంతు**

2019 మే నెలలో జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ ప్రహసనం మరోలా సాగుతోంది. వైసిపి నేతలు పోలవరం నిధుల విడుదలపై కేంద్రం సహాయ నిరాకరణ కన్నా టిడిపి పై పాత ఆరోపణలకే సమయం కేటాయించారు. అప్పటి వరకూ జరిగింది కేవలం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదమని చెబుతూ వచ్చారు. 2019 జూన్‌లో ఆ పార్టీ నాయకుడు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా కేంద్ర మంత్రి రతన్‌లాల్ కటారియా తాము రూ. 33 వేల కోట్ల పునరావాస వ్యయం ఆమోదించినట్టు చెబితే గొప్పగా ప్రచారం చేసుకున్నారు. వీరూ టిడిపి లాగే కాంట్రాక్టర్లను మార్చాలన్నారు. దానికి 'రివర్స్ టెండరింగ్' పేరు పెట్టారు గాని పరమార్థం 'రీ టెండరింగ్' మాత్రమే. రివర్స్ టెండరింగ్ ప్రకటనతో కేంద్రం విభేదించింది. దీనివల్ల మరింత ఆలస్యం అవుతుందని అభ్యంతరం చెప్పింది. కాని ముఖ్యమంత్రి జగన్ పోలవరంలో 'నవయుగ'ను తప్పించి 'మెఘా' కంపెనీకి అంతకుముందు కన్నా తక్కువకు కాంట్రాక్టు ఇచ్చారు. దీనిపై 'నవయుగ' కోర్టుకు వెళ్లినా అనుకూల తీర్పు రాలేదు. ఆ సంస్థపై సిబిఐ దాడులు కూడా జరిగాయి. విద్యుత్ ప్రాజెక్టు, డ్యాం నిర్మాణంలో మొత్తం రూ. 800 కోట్ల పైన రివర్స్ ద్వారా మిగిల్చినట్టు చెప్పే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలను పైకి చెప్పకుండా అనుకూల ప్రచారం చేసుకుంది. అరకొరగా విదిలించిన నిధులను చూపించడం పైనే కేంద్రీకరించింది. 2019 డిసెంబరులో లోక్‌సభలో సంబంధిత మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ 2014 నాటి



అంచనాల మేరకు నిర్మాణ వ్యయానికే తాము కట్టుబడి వున్నామని రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం పూర్తి చేస్తే నిర్మాణం అయిపోతుందని చల్లగా చెప్పారు. మొత్తం లక్షా 5 వేల కుటుంబాలకు పునరావాసం అవసరం కాగా ఇప్పటికి 3422 కుటుంబాలకే జరిగినట్టు కూడా మంత్రి ప్రకటించారు. తాము అడిగిన వివరాలు పాక్షికంగానే వచ్చినట్టు చెప్పారు. అదే సమయంలో సుప్రీం కోర్టులో పెంటపాటి పుల్లారావు పిటిషన్‌పై దాఖలు చేసిన కౌంటర్ లోనూ కేంద్రం అంతా బాగానే వుందని టిడిపి హయాంలో సమాచారం ఇస్తే అది తమకు కితాబు అన్నట్టు టిడిపి చెప్పుకుంది. ఇంత ప్రతికూల సమాధానాలు వస్తున్నా వైసిపి ప్రభుత్వం ఎంత మాత్రం కేంద్రాన్ని ప్రశ్నించింది లేదు. 2020 సెప్టెంబరులో తమ ప్రతినిధి వర్గం కలిసినప్పుడు రూ. నాలుగు వేల కోట్లు విడుదలవుతున్నట్టు చెప్పడం పైనే ఆనందపడిపోయారు. అది 2014 లెక్కల ప్రకారం ఇచ్చే 20౦ కోట్ల విడుదలలో మిగిలినదానికి ముగింపు అని గుర్తించలేదు. కేంద్ర మంత్రి చాలా సానుకూలంగా స్పందించినట్టు కూడా నీటి పారుదల మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ప్రకటించారు. రూ. 47 వేల కోట్ల ఖర్చుకు కేంద్రం ఒప్పుకున్నట్టు ఈ ప్రభుత్వ హయాంలోనూ సంకేతాలు వచ్చాయి. వాస్తవం ఏమంటే అవన్నీ జల్‌శక్తి శాఖ చెప్పినవి తప్ప ఆర్థిక శాఖ ఆమోదం రాలేదు. అప్పుడు గొప్పగా చెప్పిన వారు ఇప్పుడు ఆ శాఖ నిరాకరించిన తర్వాత 'టిడిపి దే తప్పంతా' అని సరిపెట్టడం, దాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలనడం హాస్యాస్పదం.

ఈ సమాచారం వచ్చాక సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి కూడా కేంద్రంతో ఘర్షణ పడకుండా చర్చలతో రూ. 47 వేల కోట్ల మొత్తం రాబట్టాలని అధికారులకు సూచించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన అనిల్ కుమార్ ఎంతసేపటికీ గత రాష్ట్ర ప్రభుత్వ తప్పులేగాని కేంద్రం పేరెత్తింది లేదు. ఈ సమయంలో జరగాల్సింది అన్ని పార్టీలూ సంఘాలు కలసి కేంద్రంపై ఒత్తిడి తేవడం తప్ప టిడిపి, వైసిపి లు తమను తాము పొగుడుకుంటూ అవతలి వారిని నిందించినందువల్ల ఒరిగేది లేదు. బిజెపి కోరుకునేదే అది. గతంలో తప్పులనూ అక్రమాలను అరికట్టవచ్చు గాని ఆ పేరుతో మొత్తానికి ఎసరు పెట్టడం అన్యాయం. జాతీయ ప్రాజెక్టు అంటూ రాష్ట్రంపై నెట్టి కేంద్రం తప్పుకోవడం రాజ్యాంగ విరుద్ధం. గత టిడిపి ప్రభుత్వం కమిషన్ల కోసం నిర్మాణ బాధ్యత తీసుకుందన్న వైసిపి నేతలూ ఆ ఏర్పాటును కొనసాగిస్తున్నారే గాని వదులుకోలేదు. కేంద్రంపై ఒత్తిడీ లేదు. అంటే చరిత్ర పునరావృతం అవుతుందని ప్రజలు తెలుసుకోవలసి వుంటుంది. ఈ లెక్కన పోలవరం పూర్తికీ పునరావాస కల్పనకూ మరెంత సమయం పట్టేది ఊహించవలసిందే.

## కాంట్రాక్టర్ల లబ్ధి, కమీషన్ల కోసమేనా కట్టడాలు

**సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి**




**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** గత వారం రోజుల క్రితం మధిర పట్టణంలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు అట్టహాసం గా ప్రారంభించిన సులభ్ కాంప్లెక్స్ లు నేటికికూడా ప్రజలకు అందుబాటులో లేక అలంకారప్రాయంగా ఉన్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు విమర్శించారు. పట్టణ ప్రగతి లో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన బయో మరుగుదొడ్లకుఎప్పుడు చూసినా తాళాలు వేసి ఉంటున్నాయని, కేవలం ఇవి ఏర్పాటు చేయడంలో అధికారపార్టీ నాయకులకు, వారి తాబేదారు కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో కట్టినట్లుగా ఉందని వారు ఆరోపించారు. ప్రజల అవసరం కోసం ప్రజాధనం వినియోగించినట్లుగా కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి సులభ్ కాంప్లెక్స్ లకు వేసిన తాళాలను తొలగించి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని రవి బాబు డిమాండ్ చేశారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



**నందిగామ నవంబర్1(ప్రజాపాలన:** సిపిఎం పార్టీ నం దిగామ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్డు డి వి ఆర్ కాలనీలో ఇంటింటికి సిపిఎం కర పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నందిగామ మండల కార్యదర్శి క టారపు గోపాల్ మాట్లాడుతూలి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి. రాష్ట్రంలో ప్రజా న మన్యల వ రిష్కారానికి ఉ ద్యమానికి కలిసిరావాలని సిపిఎం పార్టీ పిలుపుమేరకు నవంబర్ 1 నుండి 15వ తారీఖు వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం ప్రా రంభించడం జరిగింది... దేశవ్యాప్తంగా కరోనా వైపరీత్య ఒకవైపు మరోవైపు ఉపాధి దెబ్బతినే ప్రజల ఆదాయాలు అడుగంటి అనేక కష్టాలను ఎదుర్కొంటున్నా రు. కానీ అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని కా ర్మిక చట్టాలను రద్దు చేసి హక్కులను హరించి కా ర్మి కుల హక్కులు లేని బానిసలుగా మారుతున్నది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీల ను జరపకుండా పోలవరం ప్రాజెక్టు నిధుల్లో కోత పెట్టి బిజెపి ...ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నవ రత్నాల పేరు తో కొన్ని సంక్షేమ చర్యలు చేపట్టిన ప్రజలు ఉపాధి ఆ దాయాన్ని పెంచేందుకు కనీస చర్యలు చేపట్టలేదు. అసంఘటిత రంగ కార్మికులకు ఉపయోగపడే కనీస వేతనాలు నియమించలేదు. లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు కరోనా సహాయం అందించలేదు సంక్షేమ బోర్డు నిధులను మళ్ళించారు. ఆరు మాసా ల నుండి భవన నిర్మాణ కార్మికులును ఆదుకోవడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. స్థానికం గా డివిఆర్ కాలనీ ఫేస్త్రీలో అంతర్గత రోడ్ల మరమ్మ తు లు చేయాలి సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి. వీధిలైట్లు అక్కడక్కడా వెలగటం లేదు వీధి లైట్లు కూడా వేయా లిమంచినీరు శివారుగా ఉన్నటువంటి ఇళ్ళకి అంద టం లేదు వారికి మంచినీరు అందించాలి అక్కడ అ క్కడ పబ్లిక్ టాపులు మట్టిలో పడిపోయాయి వాటిని మరమ్మతు చేసి మంచినీరు అందించాలి ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సయ్యద్ .కాశిం, జీ.గోపీనాయక్, బత్తుల. వెంకటేశ్వరరావు, దా మోదర్, ఉప్పు పుల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

## మదుపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేసీఆర్‌కి పాలాభిషేకం




**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** మున్సిపాలిటీ విలీన గ్రామాలకు సాదాబైనామా అవకాశం కల్పించిన రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ గారికి పాలాభిషేకం చేసిన మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ విలీన గ్రామాలకు సాదాబైనామా అవకాశం లేక ఇబ్బందులు గమనించి ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విలీన గ్రామాలకు, సాదాబైనామా అవకాశం రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని విలీన గ్రామంలో మదుపల్లి మున్సిపాలిటీ కూడా ఉండగా గ్రామ ప్రజలకు రైతులకు సాదాబైనామా కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని అన్నారు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌కి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారికి జిల్లా పరిషత్ చైర్మన్ ఖమ్మం లింగాల కమల్ రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ తోగరు వరలక్ష్మి ఓంకార్,ఏడవ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్,మధిర వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శీలం వీర వెంకటరెడ్డి,సొసైటీ డైరెక్టర్ పుచ్చకాయల వెంకట్ నారాయణ, ఐలూరు ఉమా మహేశ్వర్ రెడ్డి,రేగళ్ల సాంబశివరావు, గుండాల సర్వయ్య, చింతల వెంకటేశ్వర్లు,పారుపల్లి భద్ర రావు, జిల్లా కృష్ణారావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, పొదిలి గంగయ్య, గొర్రుముచ్చు ఏసు, తలారి శేఖర్ బాబు, నీలం పుల్లయ్య శీలం వెంకట రెడ్డి,కంభం శివకృష్ణ,వేల్పుల నాగరాజు, ఏసుపోగు సుధీర్, గ్రామ రైతులు,నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు భవన్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి

**... ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను**



**జగ్గయ్యపేట, నవంబర్ 1 (ప్రజాపాలన):** జగ్గయ్యపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన విశాఖపట్నం ఉక్కు భవన్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రదోష్ కుమార్ రాథ్ కి వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఆనాడు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో విశాఖపట్నం ఉక్కు భవన్ నిర్మాణానికి 2008 వ సంవత్సరంలో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికి 12 సంవత్సరాలు అయినా ఉక్కు భవన్ ప్రజలకు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదని, ఉక్కు భవన్ కు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేదన్నారు. ఈ సందర్భంగా సియస్ఆర్ నిధుల ద్వారా రూ. 25 లక్షలు మంజూరు చేసి ఉక్కు భవన్ కు కావాల్సిన ప్రహరీ గోడ,ఫర్నిచర్, గేట్ నిర్మాణం,సౌండ్ సిస్టమ్ తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు. దీనిపై స్టీల్ ప్లాంట్ సియండీ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ప్రెసిడెంట్ మంత్రి రాజశేఖర్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## పెన్షన్ ను పంపిణీ చేసిన వైసిపి వార్డు ఇంచార్జి తలారి నాని



**నరసరావుపేట, ప్రజాపాలన :** 14వ వార్డ్ సచివాలయం పరిధిలో ఆదివారం వార్డ్ ఇంచార్జ్ తలారి నాని ఆధ్వర్యంలో కంభంపాలెం లో గత కొన్ని సంవత్సరాలనుండి పెన్షన్ పొందుతూ పెన్షన్ అమౌంట్ యే జీవనాధారం గా జీవిస్తున్న ఒక మహిళకు ఆగిపోయిన పెన్షన్ మరలా వచ్చేవిధంగా చేసి ఆ పెన్షన్ పంపిణీ చెయ్యడం జరిగింది . ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి తలారి నాని మాట్లాడుతూ వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత 14వ వార్డ్ కంభంపాలెం లో నివాసం ఉంటున్న మందా రాణి అనే ఒంటరి మహిళకు రేషన్ కార్డు మరియు పెన్షన్ ను కూడా మంజూరు చెయ్యిచడం జరిగిందని తెలిపారు. నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నాం అని తలారి నాని తెలిపారు . ఈ కార్యక్రమం లో వార్డ్ వాలంటీర్స్ పాల్గున్నారు.

## సత్యం మా స్టారికి సాహితీ సేవారత్నతో ఘనమైన సన్మానం



**పెనుగంచిప్రోలు నవంబర్ 1 ప్రజాపాలన :** పెనుగంచిప్రోలు కు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణకు వేదిక సిసి టివి వారి ఆ ధ్వర్యంలో ఘనంగా విజయవాడ ఎన్.జీ.వో హోమ్ లో జాతీయ సాహితీ సేవారత్న పురస్కారం తో సత్కరించారు. ఎపి స్టేట్ సర్వే కమీషనర్ కుమార్, ఎపి ఎన్జీవో నేత విద్యాసాగర్, ఆరవెల్లి నరేంద్ర, టివి సినీ నటి రాజేశ్వరి , సామాజిక వేత్త మేకల హర్షిణిలు శా లువ, మెమెంటో, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్క రించారు.. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మరింత సేవలతో , రచనలతో సత్యనారాయణ సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## బత్తుల రామస్వామికి సన్మానం



**జగ్గయ్యపేట, నవంబర్ 1 (ప్రజాపాలన):** సత్తెనపల్లిలో ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు వెలుగూరి శరత్ బాబు ఆధ్వర్యంలో చలంచర్ల సాంబశివరావు ఆఫీసులో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన బత్తుల రామస్వామిని పూలమాలలతో, దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు, అదేవిధంగా ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ మెంబర్స్ గా ఎన్నికైన కొత్త రామకృష్ణ మరియు సయ్యద్ కాజా గారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో చలంచర్ల సాంబశివరావు, టౌన్ ప్రెసిడెంట్ ఎస్ కె నాగులు మీరా, టౌన్ యూత్ ప్రెసిడెంట్ అచ్యుత శివప్రసాద్, సహారా మౌలాలి, దేవతి సుబ్బారావు, శివాపురం రామారావు,. జెమిలి రాధ, పొత్తూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భాష పండితులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

**ఆర్.యు.పి.పి.టి. జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**



**జగిత్యాల, అక్టోబర్ (ప్రజాపాలన):** భాషా పండితులకు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరికి, శ్రమ దోపిడికి గురౌతూ ఆత్మ గౌరవం చంపుకుని పనిచేస్తున్నారని వారికి తెలుగు, హిందీ, ఉర్దూ బోధిస్తున్న భాష పండితులను నియామకపు తేది నుండి స్కూల్ అసిస్టెంట్ భాషలుగా గుర్తించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. జాబితాపూర్ ఉన్నత పాఠశాలలో వైద్య బాలమురళికృష్ణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా, అగ్గిమల్లలో గోసుకుల గంగాధర్ స్కూల్ అసిస్టెంట్ గణితంగా పని పనిచేస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందిన ఇరువురు వైద్య బాలమురళికృష్ణ, గోసుకుల గంగాధర్ ను పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి భగవద్గీత ప్రదానంచేసి మాట్లాడుతూ వీరు ఉపాధ్యాయ జీవితంలో ఎందరో భావి భారత ఉత్తమ పౌరులను తీర్చి దిద్దారని, సంఘ సేవ చేస్తూ సామాజిక స్పృహతో పని చేసారని అన్నారు. భాషాపండితుల ఆత్మ గౌరవ సమస్యలు పరిష్కరించి పండితులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శి చంద సత్యనారాయణ, శంకర్, రాజమౌళి, వోల్వోజు శ్రీనివాసచారీ, భోజనం పెల్లి వెంకటేశ్వర్లు, రాజేందర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి



**రాజుపాలెం మండలం, ప్రజాపాలన :** తెలుగు వారి కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మనకు అందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఘన నివాళులు అర్పిస్తూ తెలుగు ప్రజలందరికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేసిన రాజుపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెపూరి. శ్రీనివాసరావు మరియు ప్రధానోపాధ్యాయులు కుంభా. శ్రీనివాసరావు, రామకృష్ణ, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు దుకాణాలపై పోలీసులు దాడులు

**సుమారు పది లక్షల విలువగల అక్రమ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం**



**నందిగామ, నవంబర్ 1 ప్రజాపాలన :** నందిగామలో ఒక తాళ కొట్టు వ్యాపారి శివ షాప్ లో పోలీసులు దాడు లు నిర్వ హించారు. షాపులో సుమారు పది లక్షల వి లువగల అక్రమ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకు న్న పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చే స్తున్నారు. వాటితో పాటుగా విమల తో పాటుగా ఆ నేక మారక ద్రవ్యాలు కూడా ఉన్నట్లు సమాచారం పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వేటపాలెంలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు



**వేటపాలెం, ప్రజాపాలన:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటపాలెంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆదివారం వైస్సార్ సీపీ నాయకులు ప్రత్తి వెంకట సుబ్బారావు పుష్పమాలంకృతి చేసి, వారి త్యాగ ఫలితంగా తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రం ఆవిర్భావం 1956 నవంబర్1న జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినం నవంబర్ 1 నే చేయాలనే నిర్ణయం ప్రకటించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ, రాష్ట్రాభివృద్ధికి పునరంకితం కావాలని వారు కోరుతూ తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, సుపరిపాలనతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కార్యకర్తలు అబ్రహం, సంయోలా, షేక్ మునీర్, భాష, రావి మస్తానరెడ్డి, ఊటుకూరి కోటిస్వామి గుప్త, గొడవర్తి రామకృష్ణ, లక్ష్మణ స్వామి, పూల శ్రీనివాసరావు, రాజా బాబు తదితరులు పాల్గొన్నారు. తదుపరి పండ్లు పంపిణీ చేశారు.

## నూతన కమిటీ ఏరియా ప్రధాన కార్యదర్శిగా వెంకట్



**నరసరావుపేట, ప్రజాపాలన :** ఏఐటియుసి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏరియా మహాసభను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని నవంబర్ 26 తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఏఐటీయూసీ అధ్యక్షులుగా ఉప్పలపాటి రంగయ్య ఏ ఐ టి యు సి ప్రధాన ఏరియా కార్యదర్శిగా వెంకట్ ఉపాధ్యక్షులుగా హొండా ఆఫ్ లారెన్స్ హెల్డా ఫ్లరెన్స్ జంగా అంకమ్మరావు సైదా సహాయ కార్యదర్శి సత్యనారాయణ రాజు చిరుగురి జక్రం దీనమ్మ కోశాధికారిగా మేకల సంపత్ 27 మంది కమిటీ సభ్యులుగా మహాసభలో ఏకగ్రీకంగా ఎన్నుకోవడం జరిగింది

# అన్ని వర్గాల వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కేసిఆర్ లక్ష్యం




### గురుకులాల పనితీరు ప్రశంసనీయం - మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, అక్టోబర్ (ప్రజాపాలన) :** అన్ని వర్గాల వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రధాన లక్ష్యం కాబట్టి అందులోభాగంగా మరిన్ని గురుకుల పాఠశాలలను నెలకొల్పారని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గతంలో గురుకులాలు పేరుకు మాత్రమే ఉంటే ఇప్పుడు పాఠశాలలతో పాటు మౌలిక సదుపాయాలు బాగా పెరిగాయని, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ 2వ బోర్డు ఆఫ్ గవర్నర్స్ మీటింగ్ సంక్షేమ భవన్ లో గురువారం జరిగింది. మంత్రి అధ్యక్షతన సుమారు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో గురుకులాలను మరింత బలోపేతం చేసేందుకు, విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యల గురించి కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికలకు ఉన్న మాదిరిగానే బాలురకు కూడా డిగ్రీ కళాశాలలను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం 20లక్షల రూపాయలను ఉచితంగా అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ పథకం గురించి విస్తృత ప్రచారంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులలో మరింత అవగాహన పెంపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తాము చేసిన, చేపట్టిన, చేయనున్న కార్యక్రమాలు, సాధించిన ఫలితాల గురించి వివరించారు. సమావేశంలో సంబంధిత ఉన్నతాధికారులు విజయ్ కుమార్, యోగితారాణా, ఉమర్ జలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబర్చుతున్న మామిడాల ప్రవీణ్, ఎ.వి.రంగారెడ్డి, రామలక్ష్మణ్ లను మంత్రి సత్కరించారు.

## గోవును చంపిన దుండగుల అరెస్ట్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజాపాలన) :** గోవును చంపిన దుండగులను అరెస్ట్ చేశామని డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పరిగి పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో గోమాతను కాల్చిచంపిన దుండగులను పరిగి పోలీసులు అరెస్టు చేశారు. జింక అనుకుని గోవును కాల్చి చంపినట్లు దుండగులు పోలీసుల విచారణలో వెల్లడించారని వివరించారు. ఐదుగురు వ్యక్తులు వేటలో పాల్గొని కాల్పులు జరిపినట్లు గుర్తించామని అన్నారు. ఆవుపై కాల్పులు జరిపిన 5 గురిలో నలుగురిని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇమ్రాన్, మహామీర్ అజీర్, షేక్ మహబూబ్, రాంచందర్, రఫీలు గోవు కాల్చివేతకు కారకులని చెప్పారు. సీసీ కెమెరా ఆధారంగా కేసును ఛేదించామని అన్నారు. ఇమ్రాన్, హజార్ కాల్పులకు పాల్పడినట్లు గుర్తించామన్నారు. అడవులకు వెళ్లి వేటాడటం వీళ్ల సరదా అని విచారణలో తెలిపారని అన్నారు. వేటకు ముందు ఇమ్రాన్ రెక్కీ నిర్వహించాడని వివరించారు. అసలు సూత్రధారి ఇమ్రాన్ పరారీలో ఉన్నాడని, అతన్ని త్వరలో పట్టుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేటగాళ్ళపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు భేరి రాంచందర్ యాదవ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1( ప్రజాపాలన ) :** విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సామాజిక సేవారత్న అవార్డు గ్రహీత జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు భేరి రాంచందర్ యాదవ్ హితవు పలికారు. ఆదివారం బీసీ సంఘం భవనం జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సహకారంతో మిట్ట కంకల్ గ్రామానికి చెందిన పేద రైతు చాకలి ఎల్లయ్య కూతురుని చాకలి మానసను సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో పై చదువులకు కొరకు చేర్పించారు. ఈ సందర్భంగా భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మానస బాగా చదివి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాగా చదువుకొని జిల్లా కలెక్టర్ కావాలని ఆశీర్వదించారు. కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని పుట్టిన మిట్ట కంకల్ గ్రామానికి మంచి పేరు తేవాలని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ సీనియర్ బీసీ నాయకులు ఒంగో ర్ శ్రీనివాస్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సద్గురు రామ్ రావ్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజాపాలన ) :** గిరిపుత్రుల ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ సద్గురు రామ్ రావు మహారాజ్ మరణం యావత్ గిరిజన జాతికి తీరని లోటని గిరిజన మాజీ పిఏసిఎస్ చైర్మన్ పిసిసి సభ్యులు కిషన్ నాయక్, ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గిరిజన ఉద్యోగుల సమక్షంలో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకుడు నారాయణ రాథోడ్ మాట్లాడుతూ.. లంబాడాల అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గంలో నడిపించిన ఆయన మృతి యావత్ గిరిజన జాతిని శోక సంద్రంలో మునిగిందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ శ్రీ రామ్ రావ్ మహారాజ్ అంత్యక్రియలకు మాజీ పిఏసిఎస్ చైర్మన్ పిసిసి సభ్యులు ఎన్ కిషన్ నాయక్ ఆదివారం హాజరై అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. బంజారాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమాజంలో చైతన్యవంతం చేశారని స్మరించారు. వివాదాలకు దూరంగా ఉండి సద్గుణాలతో ముందుకు సాగాలని మహారాజు చెప్పేవారని గుర్తు చేశారు. వికారాబాద్ లోని వెంకటాపూర్ తండాలో శ్రీ జగదాంబ భవాని ఆలయానికి సంబంధించిన ఆలయం విగ్రహ ప్మార్గంలోనే ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సేవాలాల్ మార్గంలో శ్రీశ్రీశ్రీ రామ్ రావు మహారాజ్ ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఆయన లేని లోటు తీర్చలేనిదని కన్నీటి పర్యంతమయ్యారు. తన జీవిత కాలంలో కేవలం పాలు పండ్లు మినహా మిగతా ఏ ఆహారం సేవించని మహారాజ్ ఎందరికో ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ కుమారుడు పరశురాం నాయక్, రామ్ చందర్ నాయక్, పాండు నాయక్, ధారూర్ వైస్ ఎంపిపి విజయ్ నాయక్, హరిచందర్ నాయక్, బహదూర్ నాయక్, భూక్యా నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్, చందర్ నాయక్, భిమా నాయక్, బాబూసింగ్, హరి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం



**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** ఆతుకూరు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం జరిగినది ఈ సమావేశమునకు, ఇన్చార్జిగా, దా రా బాలరాజు, కర్నాటి రామారావు, విచ్చేసినారు, అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, రైతు వ్యతిరేక బిల్లును, ప్రజల్లోకి తీసుకెళ్లాలని, దానివలన పంట పండించిన రైతులకు, రైతు కూలీలకు, రాబోయే కాలం ఎంతో నష్టం జరుగుతుందని, దీన్ని ప్రజలందరు వ్యతిరేకించాలని, వారు కోరారు, ఈ సమావేశంలో, గ్రామ శాఖ అధ్యక్షులు, బొల్లె పోగు సత్యానందం, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు, కంచి పోగు లాజరు, బండి ప్రభాకర్, నల్లపు భాస్కర్ రావు, ఖమ్మం పార్టీ నాగయ్య కంభంపాటి వీరయ్య, పల్లె పోగు లక్ష్మయ్య, కంటిపూడి పుల్లయ్య,, కన్నె పోగు వీరయ్య నల్లపు ప్రేమ్ కుమార్ కంభంపాటి ఏసుపాదం, ఖమ్మం పాటి రవికుమార్, బొల్లె పోగు లింగయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, ప్రజాపాలన :** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సిరికొండ బాలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందూర్ విద్యా సంస్థల అధినేత రేపాక ప్రదీప్ రెడ్డి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి,దిలీప్ రెడ్డి,దేశబోయిన సూర్యనారాయణ,నర్సింహా, మల్లిఖార్జున్,అశోక్, జహంగీర్, మల్లేష్, శంకర్,జానీ,మహేష్, అదిల్, ప్రవీణ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర గిరి నాధుని కృష్ణమాచార్యులు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్



**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పరామర్శించిన డాక్టర్ నర గిరి నాధుని కృష్ణమాచార్యులు గారి కుటుంబాన్ని ఈ రోజున పరామర్శించి కొండబాల కోటేశ్వరరావు డాక్టర్ గారి తో ఉన్న అనుబంధాలను గుర్తు చేస్తూ చుట్టుపక్కల గ్రామాలను తాను ఎంతో వైద్య సహాయం అందించిన వ్యక్తి అని కొనియాడారు అలాగే రాజకీయాల్లోనూ, మాటూరు లో ఉన్న శివాలయాన్ని బ్రిటిష్ వాళ్ల కాలం నుంచి ఈరోజు వరకు ఆలయ విగ్రహాలను ఆలయానికి ఉన్న పొలాలను కాపాడుకుంటూ ఈరోజు వరకు డాక్టర్ కృష్ణమాచార్యులు ఎన్నో రకాలుగా ఆ వూరు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఎన్నో రకాలుగా వైద్య సేవలు అందిస్తూ చివరి నిమిషం వరకు ఆ ఊరి ప్రజలను కాపాడుకొని మన్ననలను పొందిన వ్యక్తిగా అని తెలిపారు. ప్రముఖ వైద్యులు మాటురు గ్రామ పంచాయతీ మాజీసర్పంచ్ డాక్టర్ నరగిరినాధుని క్రిష్ణమాచార్యులు గారు ఇటీవల అనారోగ్యం తో మరణించారు . తెరాస నాయకులు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుమరియు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరు శ్రీనివాసరావు మర్లపాడు సొసైటీ అధ్యక్షుడు కటికల సీతారాం రెడ్డి ఈ రోజు వారి కుటుంబ సభ్యులను సందర్శించి డాక్టర్ గారితో. ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని డాక్టర్ చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ వసంత, ఏమ్మెల్యే సంజయ్



**జగిత్యాల, నవంబర్ 01 (ప్రజపాలన) :** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లో గల ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్ ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ జగిత్యాల ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మరియు జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బీటులోని హమాలీలకు కార్మికులకు మాస్క్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగారాం గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి జిల్లా రైతు బంధు కన్వీనర్ బాల ముకుందం వైస్ చైర్మన్ మోసిన్ స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మండల అర్బన్ రైతు బంధు కన్వీనర్ లు నక్కల రవీందర్ రెడ్డి జుంబర్తి శంకర్ ఏఎంసి డైరెక్టర్ లు రైతులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ వల్ల నష్టపోయిన ఇండ్ల పునర్ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం



**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** తుపాన్ వల్ల నష్టపోయిన ఇండ్ల పునర్ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేసిన పుల్ల ఖండం చంద్రశేఖర్ రావు. మధిర మార్కెట్ యార్డ్ నందు తుపాన్ వల్ల చెట్టు కొమ్మలు విరిగి రేకులు పగిలిపోయిన వారికి పునర్ నిర్మాణం కొరకు 3,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.. ఆ డబ్బులు సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి శీలం నరసింహారావు, టౌన్ కమిటీ సభ్యులు రాధాకృష్ణమూర్తి, పడ కంటి మురళి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్రాణపు మధు మొదలగు వారి ద్వారా లబ్ధిదారులకు అందించారు.. ఈ సందర్భంగా దాత పుల్లఖండం చంద్రశేఖర్ గారికి నిర్వాసితులు అభినందనలు తెలియజేశారు.. రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ లో ఇండ్ల లోకి నీరు వచ్చిన వారికి ఇచ్చిన 10,000 వేలు మధిర పట్టణంలో నిర్వాసితులు, సెల్లార్లో షాపులు మునిగిలినవారికి ఇండ్ల కూలినవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు..

## యువతీ, యువకుల సమస్యలపై డివైఎఫ్ఐ అలుపెరుగని పోరాటం: డీవైఎఫ్ఐ

**మధిర, నవంబర్ 1 (ప్రజాపాలన) :** 1980 నవంబర్ 1,2,3, తేదిల లో భారతదేశంలోని పంజాబ్ నగరంలోని లూథియాన నగరంలో డివైఎఫ్ఐ ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా నక్కలగరుబు, కృష్ణాపురం గ్రామ కమిటీల డివైఏఫ్ఐ గ్రామ కార్యదర్శిలు నవీన్,నారిశెట్టి శ్రీనివాస్,రత్నగిరి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మధిర మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంది అందరికీ నాణ్యమైన విద్య ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 1980లో పంజాబ్ రాష్ట్రంలో డివైఎఫ్ఐ ఆవిర్భవించింది నాటి నుంచి నేటి వరకు నిరంతరం నిరుద్యోగ యువతీ యువకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ ఉపాధి కల్పన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని పోరాటాలు సాగిస్తూనే ఉంది. డివైఎఫ్ఐ దేశవ్యాప్తంగా 2.2 కోట్ల సభ్యత్వం కలిగిన అతిపెద్ద యువజన సంఘంగా అభివృద్ధి చెందుతూనే ఉంది దేశం సర్వతోముఖాభివృద్ధికి లౌకికవాదం ప్రజాస్వామ్యం పరిరక్షణకు స్వాతంత్ర ఉద్యమ నాయకులు స్ఫూర్తితో ఉద్యమిస్తూనే ఉందని అన్నారు. డివైఎఫ్ఐ ఒక్క పోరాటాలే కాకుండా ఎవరికైనా రక్తం అవసరమైతే వెంటనే స్పందించి రక్తదానం చేయడం అదేవిధంగా క్రీడలు నిర్వహించటం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస బాధ్యతగా యువతీ యువకులకు ఉపాధి చూపించడంలో కానీ వారిని ప్రోత్సహించే విధంగా క్రీడలు మరియు ప్రతిభ గుర్తించడంలో గాను పూర్తిగా విఫలం చెందుతున్నాయి ఆ బాధ్యతను డివైఎఫ్ఐ యువజన సంఘంగా శక్తిమేరకు యువతను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను బయటకు తీసుకు వస్తుంది అని అన్నారు. కానీ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను ప్రోత్సహించి వారిని ప్రతిభను గుర్తించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విజయ్ గోపి మురళి కృష్ణ కిరణ్ నరేష్ తేజ ప్రసాద్ పాల్గొన్నారు.

## కరోనా బాధితులకు పౌష్టికాహార కిట్టు పంపిణీ



**వలిగొండ, ప్రజాపాలన :** మండల పరిధిలోని నాతల్లగూడెం గ్రామంలో ఇటీవల కరోనా బారిన పడ్డ బాధితురాలుకు స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సౌజన్యంతో అందజేసిన పౌష్టికాహార కిట్టును టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరమల్ల బాలేశ్వర్ గౌడ్,గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్ నాయకులు మోటే శ్రీశైలం,ఉద్దగిరి సైదులు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలో రాళ్లు..హెూమియోతో మాయం

కిడ్నీలో రాళ్లు అనగానే చాలామంది పాలకూర, టమోట తినడం వల్ల ఏర్పడతాయి అనడం అపోహ. అవి కేవలం ప్రేరేపితాలు మాత్రమే. కారణాలు కావు. అసలు కిడ్నీలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి, ఎవరిలో ఏర్పడతాయి వగైరా వాటి గురించి మనం తెలుసుకుందాం.

ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో కిడ్నీలో రాళ్లు అతి సాధారణమైన సమస్యగా మారుతుంది. ప్రపంచ జనాభాలో 10 నుంచి 15 శాతం ఈ సమస్యతో బాధపడితే మన దేశంలో 5 నుంచి 7 మిలియన్ల ప్రజలు కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్య ముఖ్యంగా 20 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. ఇందులో స్త్రీల కంటే పురుషులలో 2 నుంచి 3 రెట్లు అధికంగా గమనించవచ్చు. చిన్న పిల్లలలో చాలా అరుదుగా కనిపిస్తుంది. మన శరీరంలో మూత్రపిండాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తుంటాయి. ఇవి రక్తాన్ని వడపోసి చెడు పదార్థాలను, అదనపు నీటిని మూత్రం ద్వారా బయటకు పంపించి లవణాల సమతుల్యతను కాపాడుతుంది. ఎప్పుడైతే మూత్రంలో అధికంగా ఉండే లవణాలు స్ఫటిక రూపాన్ని దాల్చి ఘనస్థితికి చేరుతాయో అప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. మూత్ర వ్యవస్థలో భాగమైన మూత్రపిండాలు, మూత్రనాళాలు, మూత్రకోశంలో ఎక్కడైనా రాళ్లు ఏర్పడతాయి. కాని వాడుక భాషలో వీటన్నింటిని 'కిడ్నీలో రాళ్లు' అంటుంటారు.

కారణాలు: మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు మరికొన్ని ఇతర కారణాల వల్ల కిడ్నీలో రాళు ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక మోతాదులో కిడ్నీలు ఆక్జలేట్స్, కాల్షియం, యూరిక్ యాసిడ్, సిస్టీన్ వంటి కరగని పదార్థాలు మూత్రం ద్వారా విసర్జించటం వల్ల రాళ్లు ఏర్పడతాయి. కొందరిలో మూత్రకోశం ఇన్ఫెక్షన్లు, మూత్ర మార్గంలో అడ్డంకులు ఏర్పడటం, హైపర్ పారాథైరాయిడిజం, ఒకేచోట ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, శరీరంలోని విటమిన్–ఎ శాతం తగ్గడం తదితర కారణాల వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇవికాకుండా మూత్రంలోని రాళ్లని ప్రేరేపించే కారణాలను ప్రిడిస్పోసింగ్ ఫ్యాక్టర్స్ అంటారు. ఇవి ముఖ్యంగా ఆహారంలో మాంసకృతులు, సోడియం(ఉప్పు) అధిక మోతాదులో తీసుకోవడం, సాధారణం కంటే తక్కువ మోతాదులో నీటిని తాగటం(1.5 లీటర్ల కన్నా తక్కువ), కొన్ని ఇతరత్రా జబ్బుల వల్ల ముఖ్యంగా హైపర్‌కాల్సేమియా, చిన్నప్రేగు ఆపరేషన్లు, రీనల్‌ట్యూబులార్ అసిడోసిస్, జన్యుపరమైన కారణాల వల్ల, కొన్ని రకాలైన మందులు ఆస్ప్రిన్, ఆంటాసిడ్స్, విటమిన్–సి, కాల్షియం సప్లిమెంట్ల వల్ల కూడా కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి.

లక్షణాలు: విపరీతమైన కడుపునొప్పి, నడుమునొప్పి, వాంతులు, మూత్రంలో మంట వంటివి ప్రధాన లక్షణాలు. కొంత మందిలో మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడం వల్ల ఏదో ఒకవైపు నడుంనొప్పి రావడం, నొప్పితోపాటు జ్వరం, మూత్రంలో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనినే రీనల్ కోలిక్ అంటారు. కొంతమందిలో మూత్రనాళాల్లో రాళ్లు ఏర్పడతాయి. దీనివల్ల కలిగే నొప్పిని యురిటరిక్ కోలిక్ అంటారు. నడుము, ఉదరం మధ్యభాగంలో విపరీతమైన నొప్పిరావడాన్ని ఫ్లాంక్‌పెయిన్ అంటారు. అక్కడ నుంచి నొప్పి పొత్తి కడుపుకు, గజ్జలకు లేదా కాళ్లలోకి పాకుతుంది. నొప్పితో పాటు వాంతులు, జ్వరం, మూత్రం లో మంట, మూత్రంలో రక్తం, చీము కూడా కనిపిస్తుంది. మరికొం దరిలో కండరాల బిగుతు, నడుము, ఉదరం మధ్యభాగంలో వాపు, కడుపుబ్బరం వంటి లక్షణాలు కనబడ తాయి. కొన్నిసార్లు ఎటువంటి లక్షణాలూ కనపడకపోవ చ్చు. అలా లక్షణాలేవీ కనపడకుం డా కిడ్నీలో ఏర్పడే రాళ్లను సైలెంట్ స్టోన్స్ అంటారు.

నిర్ధారణ పరీక్షలు

1. మూత్రపరీక్ష (మూత్రంలోని హానికరమైన బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు, రక్త కణాలు, స్ఫటికలు, క్యాస్ట్స్‌లను పరీక్షించడం).

2. రక్త పరీక్ష (రక్తంలోని తెల్లరక్త కణాల శాతం, సీరం, కాల్షియం, రీనల్ ఫంక్షన్‌లకు పరీక్షించడం)

3. ఎక్స్‌రే కేవీబీ, అల్ట్రాసౌండ్, సి.టి.స్కాన్, సిస్టోస్కోపి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.



తీసుకోవలసిన జాగ్రత్తలు

రోజుకి కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తాగాలి. ఆహారంలో ఉప్పు ఐదు గ్రాములు, మాంసకృతులు 170 నుంచి 230 గ్రాములు మించకుండా చూసుకోవా లి. విటమిన్ సి, కాల్షియం సప్లిమెంట్లు ముఖ్యంగా మాత్రలు వైద్యులు సూచనమేరకే తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో 1,000 నుంచి 1,200 మిల్లీగ్రాముల కాల్షియం ఉండేటట్లుగా చూసుకోవాలి. శీతల పానీయాలు తాగడం మానేయాలి.

హెూమియో కేర్ చికిత్స

హెూమియో కేర్ ఇంటర్నేషనల్‌లో జెనిటిక్ కాన్స్‌టిట్యూషన్ వైద్య పద్ధతి ద్వారా కిడ్నీలోని రాళ్లను తొలగించవచ్చు. వ్యాధి లక్షణాలతోపాటు మానసిక, శారీరక లక్షణాలు కూడా పరిగణలోకి తీసుకొని ట్రీట్‌మెంట్ ఇస్తారు. శస్త్రచికిత్స ద్వారా తొలగించిన తర్వాత కూడా కిడ్నీల్లో రాళ్లు మళ్లీ వచ్చే అవకాశం 50శాతం ఉంది. కానీ, హెూమియో కేర్ ఇంటర్నేషనల్ వైద్యం ద్వారా కిడ్నీలోని లవణాల సమతుల్యతను కాపాడి, కిడ్నీల పని తీరు మెరుగుపరచడంతో మళ్లీ రాళ్లు ఏర్పడకుండా పూర్తిగా నయం చేయవచ్చు.

# కిడ్నీ వ్యాధుల్లో నిర్లక్ష్యంతో ప్రాణహాని



కాసేపు కూర్చుంటే కాళ్ల వాపులు... ఉదయం లేవగానే ముఖమంతా ఉబ్బడం... అరగంట తరువాత వాపులన్నీ తగ్గిపోవడం. చాలా మందిలో ఈ లక్షణాలు కనిపిస్తుంటాయి. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల, బాగా నిద్రపోవడం వల్ల అలా జరిగిందనుకుంటారు. కానీ ఆ లక్షణాలు కిడ్నీ వ్యాధులకు సంకేతాలు. నిజానికి కిడ్నీ వ్యాధులకు సంబంధించి ఎలాంటి లక్షణాలు బయటపడవు. అందుకే తరచుగా పరీక్షలు చేయించుకోవడం, కాళ్లవాపులు లాంటివి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ఉత్తమం అంటున్నారు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్.

కిడ్నీలు ముఖ్యంగా మూడు పనులు చేస్తాయి. ఒకటి వ్యర్థపదార్థాలను యూరిన్ రూపంలో బయటకు పంపడం, ఎరిథ్రోపయటిక్ వల్ల రక్తం ఉత్పత్తిలోనూ, ఎముకలు దృఢంగా ఉండటానికి సహాయడపటం జరుగుతుంది. కిడ్నీ వ్యాధి వచ్చినపుడు ఒక కిడ్నీపైనే ప్రభావం ఉంటుంది. మరో కిడ్నీ బాగుంటుంది అని అనుకోవడానికి లేదు. ఎందుకంటే షుగర్, హై బీపీ, గ్లోమర్యుల నెఫ్రైటిస్ వంటి కారణాల వల్ల వచ్చే వ్యాధులు రెండు కిడ్నీలపై ప్రభావం చూపిస్తాయి.

ఎవరిలో ఎక్కువ

డయాబెటిస్ ఉన్న వారిలో కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీలో రాళ్లు ఉన్న వారిలో కూడా కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వంశపారంపర్యంగా కొన్ని రకాల కిడ్నీ జబ్బులు సంక్రమించే అవకాశం ఉంది. నొప్పినివారణ మాత్రలు ఎక్కువగా తీసుకునే వారిలో. స్మోకింగ్ అలవాటు ఉన్న వారిలో కిడ్నీ ఫెయిల్యూర్ జరగడానికి ఆస్కారం ఉంటుంది.

ఏం జరుగుతుంది?

షుగర్ కంట్రోల్ లేనప్పుడు రక్తనాళాలు చిన్నగా మారడం వల్ల కిడ్నీలోని గ్లోమర్యులస్ దెబ్బతింటుంది. ఫలితంగా నాడ్యులార్ స్క్లిరోసిన్ మొదలవుతుంది. దీనివల్ల ప్రొటీన్ లీక్ ప్రారంభమయి కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీస్తుంది. అధిక రక్తపోటు ఉన్నప్పుడు రక్తనాళాలు గట్టిపడిపోయి కిడ్నీ చిన్నగా వారిపోతుంది. ఆర్టీరియెూస్ఫైలినోసిస్, ఆర్టీరియెూస్క్లిరోసిస్ జరగడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. గ్లోమర్యుల నెఫ్రైటిస్‌లో ఇమ్యూన్ రియాక్షన్ జరుగుతుంది. రోగనిరోధక వ్యవస్థ కిడ్నీపైన దాడి చేయడం మూలంగా ఈ సమస్య తలెత్తుతుంది. గ్లోమర్యులస్‌లో సెల్స్ పెరిగిపోయి ఫిల్టరేషన్‌ను ఆపేస్తాయి. ఫలితంగా నెమ్మదిగా కిడ్నీ చెడిపోవడం ప్రారంభమవుతుంది. మూత్రనాళంలో రాయి అడ్డుపడినపుడు మూత్రం కిందకు వెళ్లకుండా తిరిగి కిడ్నీలోకి(బ్యాక్‌ప్రెజర్) ప్రవేశిస్తుంది. ఫలితంగా కిడ్నీ దెబ్బతింటుంది. దీన్ని అబ్‌స్ట్రక్టివ్ యూరోపతి అంటారు. పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం వల్ల ఇంటెర్స్టీషియమ్ దెబ్బతింటుంది.

నిర్ధారణజి

సాధారణ మూత్రపరీక్ష సీయూఈ(కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్)ద్వారా కిడ్నీ వ్యాధులను తెలుసుకోవచ్చు. మూత్రంలో ప్రొటీన్ పోతోందా? ఎర్రరక్తకణాలు, తెల్లరక్తకణాలు పోతున్నాయా? అనే విషయాన్ని ఈ పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు. ప్రొటీన్ పోతున్నట్లయితే కిడ్నీలో సమస్య ఉన్నట్లుగా భావించాలి. సీరం క్రియాటినిన్ అనే రక్తపరీక్ష ద్వారా కూడా కిడ్నీ వ్యాధులను గుర్తించవచ్చు. సీరం క్రియాటినిన్ లెవెల్స్ 0.7 నుంచి 1.3 మధ్యన ఉండాలి. ఇంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే కిడ్నీ సమస్య ఉందని భావించాలి. తరువాత అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా కూడా కిడ్నీ సైజు, ఎకోటెక్చర్‌ను గుర్తించవచ్చు. రాళ్లు ఉన్నా గుర్తించవచ్చు. అవసరమైతే బయాప్సీ చేయాల్సి ఉంటుంది.

లక్షణాలుజి

కిడ్నీ వ్యాధుల్లో చాలా వరకు లక్షణాలు ఉండవు. ఇతర సమస్యల కోసం ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకున్నప్పుడు కిడ్నీ సమస్య ఉన్నట్లుగా బయటపడుతుంది. అంతే తప్ప లక్షణాల ఆధారంగా వ్యాధిని గుర్తించడం జరగదు. కొందరిలో కాళ్ల వాపులు వస్తుంటాయి. మరికొందరిలో ఉదయం లేవగానే ముఖం అంతా ఉబ్బినట్లుగా ఉంటుంది. అరగంట తరువాత మామూలైపోతుంది. ఇదీ కూడా కిడ్నీ సమస్యను తెలియజేసే లక్షణమే. మూత్రం బాగా వస్తున్నా అది ఎఫెక్టివ్ యూరిన్ కాదు. ఫలితంగా త్వరగా అలసిపోవడం జరుగుతుంది. రక్తం తగ్గిపోతుంది. ఎముకలు బలహీనపడటం వల్ల నొప్పులు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

చికిత్సజి

డయాబెటిస్ ఉన్నవారు షుగర్‌ను నియంత్రించుకోవాలి. బీపీని కంట్రోల్‌లో పెట్టుకోవాలి. బీపీ 130/80 కన్నా తక్కువ ఉండాలి. ఫాస్టింగ్ షుగర్ 110, పోస్ట్ లంచ్ షుగర్ 150 కన్నా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఇవి రెండు నియంత్రణలో ఉంటే కిడ్నీలు పదిలంగా ఉంటాయి. గ్లోమర్యుల నెఫ్రైటిస్ ఉంటే బయాప్సీ చేసి అది ఏ రకమైన నెఫ్రైటిస్ అనేది నిర్ధారించుకుని దానికి సంబంధించిన ఇమ్యూనో సప్రెసివ్ మందులు ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ కిడ్నీలు చిన్నగా అయిపోయాయి. ఇక కరెక్షన్ కాదు అనుకున్నప్పుడు వ్యాధి వేగంగా పెరగకుండా చూసుకోవాలి. అంటే డైట్ కంట్రోల్ చేసుకోవాలి. ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోకూడదు. అంటే నాన్‌వెజ్ మానేయాలి. పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారం అంటే పండ్లు, కొబ్బరినీళ్లకు దూరంగా ఉండాలి. పాస్ఫరస్ తక్కువగా ఉండే ఆహారంను ఎంచుకోవాలి. దీంతోపాటు రక్తంను మెయిన్‌టేన్ చేసుకోవడానికి ఎరిథ్రోపాయటిన్ ఇంజెక్షన్‌లు, ఎముకలను కాపాడుకోవడానికి కాల్సిట్రయాల్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ పనిచేయడం లేదంటే డయాలసిస్ అవసరమవుతుంది. అయితే ఎక్కువ రోజులు డయాలసిస్‌తో నెట్టుకురాలేము. అప్పుడు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసుకోవాల్సి వస్తుంది. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ తరువాత అందరిలా సాధారణ జీవితం గడపవచ్చు. ఈ ఆపరేషన్‌కు 90 శాతం సక్సెస్ రేటు ఉంది. ఒకసారి కిడ్నీ మార్పిడి చేశాక ఆ కిడ్నీ 25 ఏళ్ల పాటు బాగా పనిచేస్తుంది. ఏమైనా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కిడ్నీలు పదిలంగా కాపాడుకోవడం మంచిదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

# కాలేయ వ్యాధులు కనుమరుగు

మనిషి శరీరంలో కాలేయం అత్యంత కీలకమైనది. శరీరంలో పేరుకుపోతున్న హానికారక పదార్థాలను బయటకు పంపడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న కాలేయంకు వ్యాధి సోకితే (సిర్రోసిస్) దాని ప్రభావం మొత్తం శరీరవ్యవస్థపై పడుతుంది. కాలేయ సంబంధ సమస్యలు చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు బాధిస్తున్నాయి. అజీర్తి నుంచి సిర్రోసిస్, లివర్ కేన్సర్ దాకా కాలేయ సంబంధ వ్యాధులను హెూమియో చికిత్సతో సమర్థవంతంగా తగ్గించవచ్చని అంటున్నారు ప్రముఖ హెూమియో వైద్యనిపుణులు డాక్టర్ మురళి అంకిరెడ్డి.

కాలేయం జీర్ణవ్యవస్థకు తోబుట్టువులాంటిది. మనం తీసుకునే ఆహారాన్ని పేగులే జీర్ణం చేస్తాయి. తీసుకున్న ఆహారాన్ని శరీర కణాలు యదాతథంగా స్వీకరించలేవు. వాటిని శరీరానికి అనుగుణంగా మార్చే ప్రక్రియలో కాలేయం ప్రధానపాత్ర పోషిస్తుంది. సుమారు వంద రకాల విధులను నిర్వర్తిస్తుంది. కాలేయకణాలను హెపాటోసైట్ అని అంటారు. ఇవి శక్తి సమతుల్యతను క్రమబద్ధీకరించడంతో పాటు రోగకారక క్రిములతో పోరాటం చేస్తాయి. హానికారక పదార్థాలను వేరుచేస్తాయి. జీర్ణక్రియకు తోడ్పడే బైల్(పిత్తరసం)ను ఉత్పత్తి చేస్తాయి. రక్తం గడ్డకట్టడానికి ఉపయోగపడే పదార్థాలను (క్లాటింగ్ ఫ్యాక్టర్స్)ను తయారుచేయడం, పోషకపదార్థాలు, విటమిన్లను నిలువచేయడం, గ్లూకోజ్, కొలెస్ట్రాల్ వినియోగంలో, అన్యపదార్థాల విసర్జన వంటి పనులను కాలేయం నిర్వర్తిస్తుంది. కాలేయం పనితీరును, కాలేయ వ్యాధులను గుర్తించడానికి ఒక్క పరీక్ష సరిపోదు. వీటిని గుర్తించడానికి చేయు విభిన్న పరీక్షల సముదాయంను లివర్ ప్రొఫైల్ అని అంటారు.

లివర్ వ్యాధులకు కారణాలు

హెపటైటిస్ ఎ,బి,సి,డి,ఇ వైరస్‌ల కారణంగా, దీర్ఘకాలంగా మందులు వాడుతుండటం, అధిక మోతాదులో వేసుకోవడం వల్ల, రసాయనిక పదార్థాల వల్ల లివర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ మోతాదులో ఆల్కహాల్ సేవించే వారిలోను కాలేయ వ్యాధులు రావడానికి ఆస్కారం ఉంటుంది. పిత్తాశయంలో రాళ్ల వల్ల కూడా కాలేయ సమస్యలు రావచ్చు.

సిర్రోసిస్ అంటే ఏమిటి?

చర్మం పై భాగంలో వలే వ్యాధి కారణంగా నష్టపోయిన కాలేయ కణాల స్థానంలో కొత్త కణాలు ఏర్పడతాయి. కొత్తగా ఏర్పడిన ఈ కణాలు సాధారణ ఆరోగ్య కాలేయ కణాల వలే శక్తివంతంగా పనిచేయలేవు. అంతేకాకుండా కాలేయంలోకి వచ్చే రక్తప్రసరణకు ఆటంకం కలగిస్తాయి. కొత్త కాలేయ కణజాలం పెరిగిన కొలది కాలేయం సమర్థవంతంగా తన విధులను నిర్వహించలేకపోతుంది. ఈ స్థితిని సిర్రోసిస్ అని అంటారు.

లక్షణాలుజి

ప్రాథమిక స్థితిలో ఎటువంటి లక్షణాలు ఉండకపోవచ్చు. నీరసం, ఆకలి తగ్గడం, జీర్ణశక్తి తగ్గుదల, బరువు తగ్గుట వంటి లక్షణాలుంటాయి.

సిర్రోసిస్ పెరిగిన కొద్దీరక్తస్రావం, ముక్కు నుంచి రక్తం కారడం జరుగుతుంది. కాళ్లలో వాపు, మందులకు అదనంగా రియాక్ట్ కావడం, ఈసోఫేగస్, జీర్ణాశయం లలోని సిరలు వ్యాకోచించడం జరుగుతుంది. కాలేయం పనిచేయడం తగ్గిపోవడంతో హానికర పదార్థాలు రక్తం ద్వారా ముఖ్య అవయవాలకు చేరడం వల్ల వాటి పని తీరు తగ్గిపోతుంది. అరుదుగా ఈ సమస్యతో రోగి అపస్మారక స్థితిలోకి కూడా వెళతారు. సిర్రోసిస్‌తో బాధపడే రోగులలో 5 శాతం మందిలో లివర్ కేన్సర్ వచ్చే అవకాశం కూడా ఉంటుంది.

నివారణ ఎలా?

ప్రాథమిక స్థితిలోనే రోగ కారకం, స్థితిని గుర్తించి చికిత్స తీసుకుంటే సిర్రోసిన్‌ను నివారించవచ్చు. రక్తంలోని ఎంజైమ్‌ల పరీక్ష, అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షల ద్వారా కాలేయంలో వచ్చే మార్పులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించవచ్చు. ఆల్కహాల్ అలవాటు ఉంటే మానేయడం, కొవ్వు తక్కువగా ఉంటే ఆహారం తీసుకోవడం చేయాలి. డాక్టర్ సలహా లేకుండా సాధారణ రుగ్మతలకు శక్తివంతమైన యాంటీబయోటిక్స్ వాడటం మంచిది కాదు.

హెూమియో చికిత్స

రోగనిరోధక వ్యవస్థను పటిష్టపరిచి కాలేయ పనితీరును మెరుగుపరిచే అద్భుతమైన మందులు హెూమియోలో ఉన్నాయి. రోగ లక్షణాలతో పాటు శారీరక, మానసిక లక్షణాలను పరిగణలోకి తీసుకుని చికిత్స అందించాల్సి ఉంటుంది. కింది మందులు కాలేయ వ్యాధుల నివారణలో అద్భుతంగా పనిచేస్తాయి.

ఆరంమెట్ : లివర్ సిర్రోసిస్, జలోదరం, బూడిద రంగు మలం, నోట్లో నుంచి దుర్వాసన, లేత ఆకుపచ్చ, గోధుమ రంగులో మూత్రం రావడం వంటి లక్షణాలున్నప్పుడు ఈ మందు ఉపయోగకరంగా ఉంటుంది.

కాల్కేరియ ఆర్స్ : మూత్రంలో అల్బ్యుమిన్‌తో లివర్ సిర్రోసిస్ ఉన్నప్పుడు తీసుకోదగిన ఔషధం.

కార్డస్‌మార్ : కాలేయభాగంలో నొప్పి, నొక్కినా, ఎడమ వైపు పడుకున్నా నొప్పి ఎక్కువకావడం, కామెర్లు, సంధాయక ధాతువులు వృద్ధి చెంది గట్టిపడుట, లివర్‌పై భాగంలో సాధారణ నొప్పి, జీర్ణాశయంలో మెలిపట్టినట్టుగా నొప్పి వంటి లక్షణాలతో బాధపడుతున్నవారు వాడదగిన ఔషధం.

బెలిడోనియం : కాలేయం పరిమాణం పెరగడం, కాలేయ భాగంలోని నొప్పి భోజనం తరువాత తగ్గడం, ఉదరం ఉబ్బి ఒత్తిడిని తట్టుకోలేకపోవడం, కాలేయ భాగంలో సాధారణ స్పర్శను కూడా భరించలేకపోవడం, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్నప్పుడు ఈ మందు వాడవచ్చు.

## షేక్‌హ్యాండులో ఆరోగ్యం

ఎదుటివారికి మర్యాదపూర్వకంగా ఇచ్చే షేక్‌హ్యాండులో ఆరోగ్యందాగి ఉందంటున్నారు పరిశోధకులు.



చేతులు కలిపే సమయంలో పటుత్వం తగ్గితే భవిష్యత్తులో వారికి గుండెజబ్బులు, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు. కొన్ని వేల మంది మీద సుదీర్ఘకాలం అధ్యయనం చేశారు. షేక్‌హ్యాండ్‌లో పటుత్వంలేని వారు గుండెజబ్బులు, ఊపిరితిత్తులు, కాన్సర్ తదితర వ్యాధుల బారినపడి అకాల మృత్యువాత పడిన విషయాన్ని వీరు గుర్తించారు. షేక్‌హ్యాండులో పటుత్వం తగ్గడం వలనే వీరు మృత్యువాత పడుతున్నారా? వీరిలో అకాల మృత్యువుకు ఇదే కారణమా? అన్న విషయాన్ని వీరు నిర్ధారించలేదు. షేక్‌హ్యాండులో పటుత్వం తగ్గడం వలన మృత్యువుకు దగ్గరయ్యే అవకాశాలు ఎక్కువఅని మాత్రమే వీరుస్పష్టం చేస్తున్నారు.

## మైక్రోవేవ్ ఓవెన్‌లతో జాగ్రత్త!



మైక్రోవేవ్ ఓవెన్‌లు వచ్చినతరువాత పదార్థాలను ఎప్పటికప్పుడే వేడివేడిగా తింటున్నామని చాలా మంది సంతోషపడుతుంటారు. కానీ ఇదేవారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందంటున్నారు పరిశోధకులు. ఒకసారి వండిన పదార్థాన్ని ఓవెన్‌లో వేడిచేసుకుని తినడం వలన ఊబకాయం, మధుమేహం, కేన్సర్ వంటి ఆరోగ్యసమస్యలు చుట్టుముట్టే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ కంటైనర్లు, బాక్సుల్లో ప్రమాదకరమైన రసాయనాలు ఉంటాయనీ, ఈ బాక్సులో ఆహారాన్ని వేడిచేసిన సమయంలో ఈ రసాయనాలు పదార్థాల్లో కలిసిపోతాయంటున్నారు. వీటిల్లో వేడిచేసిన వాటిని తినడం వలన పై వ్యాధులతో పాటు పురుషులలో సెర్మ్ కౌంట్ తగ్గిపోతుందని వారు స్పష్టం చేస్తున్నారు. ఓవెన్‌లో పదార్థాలను వేడిచేయాలనుకున్నప్పుడు ప్లాస్టిక్‌కి బదులు స్టీలు వాటిని మాత్రమే ఉపయోగించాలని వారు స్పష్టంచేస్తున్నారు.

# అశ్మరీకి ఆయుర్వేదం మేలు

నీళ్లు తక్కువగా తాగితే కిడ్నీలో రాళ్లు(అశ్మరీ) ఏర్పడే అవకాశం ఉంటుందనే మాట వాస్తవమే అయినా అదొక్కటే కారణం కాకపోవచ్చు. కొందరిలో శరీరతత్వం కూడా కారణమవుతుంది. ఏ కారణం చేత కిడ్నీలో రాళ్లు ఏర్పడినా ఆపరేషన్ అవసరం లేకుండానే ఆయుర్వేద చికిత్సతో వాటిని దూరం చేసుకోవచ్చని అంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి.

గత 20 ఏళ్ల నుంచి ఈ వా?ృధి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. సాధారణంగా 20 నుంచి 40 ఏళ్ల వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఆయుర్వేదానుసారం అశ్మరీ అనగా రాళ్లు. ఇవి శరీరంలో కిడ్నీలు, మూత్రాశయం, మూత్రనాళంలో ఏర్పడతాయి. మూత్రవిసర్జనక్రియలో కిడ్నీలు ప్రధాన పాత్ర వహిస్తాయి. మూత్రసంబంధ వ్యాధులలో అశ్మరీ ఒకటి. మెడికల్ టెర్మినాలజీలో రీనల్ కాలిక్యులై అని అంటారు.

ప్రతీ పని సాఫీగా జరుగుతున్నంత సేపు ఏ ఇబ్బందీ ఉండదు. ఏదైనా ఆటంకం ఏర్పడితే దాని ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో అర్థమవుతోంది. మూత్రవిసర్జన విషయంలోనూ అంతే. కిడ్నీలో ఏర్పడిన రాళ్లు కిందకు జారి మూత్రనాళంలో అడ్డుపడితే ఆ బాధ చెప్పనలవికాదు. కొన్నిసార్లు అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. నిజానికి ముందు నుంచి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ పరిస్థితి ఏర్పడకుండా చూసుకోవచ్చు.

కారణాలు

కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి తగినంత నీరు తాగకపోవడం ఒక కారణం. వేసవిలో చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకుపోవడం వల్ల సహజంగానే మూత్రవిసర్జన తగ్గిపోతుంది. చాలా మంది ఒక రోజులో ఎన్ని నీళ్లు తాగాలని అడుగుతుంటారు. అయితే ఎన్ని నీళ్లు తాగాలనే దానికన్నా ఒకటిన్నర లీటరు మూత్రవిసర్జన జరిగేలా చూసుకోవడం మంచిది. సాధారణంగా చలికాలంలో, వర్షాకాలంలో మూడున్నర లీటర్ల నీళ్లు తాగితే సరిపోతుంది. కానీ వేసవిలో ఇంతకు రెట్టింపు తాగాల్సి ఉంటుంది. ఎండలో పనిచేసే వారు ఇంకా నీరు తీసుకోవాలి. శరీరంలో తయారయ్యే మలిన పదార్థాలన్నీ మూత్రం ద్వారానే బయటకుపోతాయి. మలినాలన్నీ కరిగిన స్థితిలో మూత్రం ద్వారా బయటకు వెళితే ఏ సమస్యా ఉండదు.

ఇవీ కూడా....

మాంసాహారం అధికంగా తీసుకోవడం

ద్రవపదార్థాలు తక్కువగా తీసుకోవడం

పీచుపదార్థాలు తక్కువగా తీసుకోవడం

అధిక మానసిక ఒత్తిడి

అధిక రక్తపోటు

అశ్మరీ ఏర్పడటానికి తోడ్పడే పదార్థాలు అనగా మెగ్నీషియం, సిట్రేట్, ఫాస్ఫేట్స్, అక్సిలేట్స్, కొన్ని రకాల డైయూరిటిక్స్, యాంటీయాసిడ్స్ వాడటం అధికమైనపుడు అశ్మరీ ఏర్పడటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మూత్రం పీహెచ్‌లో మార్పు వచ్చినపుడు, గౌట్ వ్యాధితో బాధపడే వారిలో కూడా అశ్మరీ ఏర్పడుతుంది.

లక్షణాలుజి

అశ్మరీలో సాధారణంగా కనిపించే లక్షణాలలో ముఖ్యమైనవి ఇవి

మూత్రవిసర్జన చేసే సమయంలో మంట, ఏదో అడ్డుపడినట్లుండటం, నొప్పి వంటి లక్షణాలుంటాయి.

రక్తం పడటం, వాంతులు రావడం, వాంతి వస్తున్నట్లు అనిపించడం, చలి జ్వరం

కడుపు నొప్పి, నడుము నొప్పి ఉంటుంది. నడుము నొప్పి వెనక భాగం నుంచి ఉదర కింది భాగం వరకు ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మంచి నీరు, బార్లీనీరు ఎక్కువగా తీసుకోవాలి.



మాంసాహారం తక్కువగా తీసుకోవాలి.

పాలకూర, టమాట, క్యాబేజీ, కాలిఫ్లవర్, పాలపదార్థాలు తగ్గించాలి.

ఆల్కహాల్, కాఫీ, టీ, మసాలా పదార్థాలు తగ్గించాలి.

విటమిన్ సి, డి ఉన్న పదార్థాల వాడకం తగ్గించాలి.

నూనె పదార్థాల వాడకం తగ్గించాలి.

ఒత్తిడి, ఆందోళన తగ్గించుకోవాలి. దినచర్యలో మార్పులు చేసుకోవాలి.

చికిత్స: ఆయుర్వేదంలో అశ్మరీ సమస్యకు ప్రత్యేక ఔషధ చికిత్సలు ఉన్నాయి. చికిత్సా కాలం అశ్మరీ పరిమాణంపైన ఆధారపడి ఉంటుంది. చికిత్సను ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో తీసుకున్నట్లయితే అశ్మరీ వ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చు. ఎలాంటి ఆపరేషన్ అవసరం లేకుండానే రాళ్లు దూరమవుతాయి.

# 2022 వరకూ పవర్‌స్టార్ షెడ్యూల్ ఇదే



2020 పూర్తిగా వృథా అయ్యింది. విలువైన కాలాన్ని కరోనా నిర్ధాక్షిణ్యంగా కరిగించేసింది. చిన్న సినిమాల సంగతేమో కానీ.. ఈపాటికే రిలీజ్ కావాల్సిన భారీ చిత్రాలేవీ రిలీజ్ కాకుండా పెద్ద దెబ్బే కొట్టింది. ఇందులో వకీల్ సాబ్ కూడా ఉంది. 2020 సమ్మర్ నాటికే రిలీజ్ కావాల్సిన ఈ మూవీ సడెన్ గా మహమ్మారీ విజృంభణతో చిత్రీకరణ ఆలస్యమైంది. వకీల్ సాబ్ డిలే ప్రభావం ఇతర సినిమాలపై ఎంత? అన్నది ఆరా తీస్తే అదేమీ చిన్నదేమీ కాదు. ఇప్పటికే క్రిష్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా మూవీ చిత్రీకరణ మధ్యలోనే ఉంది. అతడు వైష్ణవ్ తేజ్ తో కొండపొలం చిత్రీకరణకు వెళ్లి పోవడానికి కారణం .. పవన్ ఇతర షెడ్యూల్లేనట. వకీల్ సాబ్ తర్వాత అయ్యప్పనుమ్ కోషియుమ్ రీమేక్ లో వేషధారణ మార్పు ఏదీ లేకుండా నటించేయొచ్చట. కానీ క్రిష్ మూవీ కోసం అదే వేషధారణ కుదరదు. భారీగా జులపాలు పెంచి రాజుల కాలం నాటి వీరుడి గెటప్ కి మారాల్సి ఉంటుంది. అందువల్ల ఆ సినిమాని ప్యారలల్ గా చిత్రీకరించడం కుదరని పని అని తెలిసింది. అందుకే క్రిష్ వేరొక సినిమా చేసుకుంటుంటే పవన్ మాత్రం వడివడిగా వకీల్ సాబ్ పెండింగ్ షూట్ ముగించేస్తారట. దీంతో పాటు తదుపరి సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. క్రిష్ మూవీ మార్చి లేదా ఏప్రిల్? నుంచి మొదలు పెడితే 2021 దసరా రిలీజ్? కు ఆఫర్ ఉంటుందట. ఇకపోతే ఈ సినిమాలతో పాటు హరీష్ శంకర్ సినిమా కూడా ఉంటుంది. అయితే అది 2022లోనే రిలీజ్ కానుంది. ఆ తర్వాత తిరిగి రాజకీయంగా పూర్తిగా బిజీ అయిపోతారు పవన్. తదుపరి ఎన్నికల్లో జనసేనాని పూర్తి స్థాయిలోనే వార్ లోకి దిగే వీలుందట. 2020 నవంబర్ మొదలు 2022 వరకూ పవన్ షెడ్యూల్ ఆ రకంగా ఉందన్నమాట.

# పులి కళ్లలో కళ్లు పెట్టి చూడాలని కోడలు సాహసం



ఇంతకుముందు ఉపాసన బర్త్ డే సందర్భంగా రామ్ చరణ్ దక్షిణాఫ్రికాలోని వైల్డ్ లైఫ్ ని దగ్గరగా పరిచయం చేసి సర్ ప్రైజ్ చేశారు. పులులు సింహాలు తిరుగాడే చోట ఈ జంట షికార్లు హాట్ టాపిక్ అయ్యాయి. అది సరే కానీ.. ఇప్పుడు అక్కినేని కోడలు సమంత కూడా పులుల్ని క్రూర మృగాల్ని దగ్గరగా లైవ్ లో వీక్షించేందుకు కీకారణ్యంలోకి ప్రవేశించడం అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. బిగ్ బాస్ సీజన్ 4 దసరా ప్రత్యేక ఎపిసోడ్ లో సడెన్ గా హోస్ట్ గా కనిపించిన సమంత.. మామ నాగార్జున రోల్ లోకి పరకాయం చేసే ప్రయత్నం చేసింది. అయితే దానికి మిక్స్ డ్ రివ్యూలొచ్చాయి. ఇక డ్యూటీ పూర్తవ్వగానే విహారయాత్రకు వెళ్ళడానికి తన షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుంది. మహారాష్ట్రలోని అటవీ సంరక్షణ కేంద్రమైన తడోబాలో జంగిల్ సఫారీని ఆస్వాధిస్తున్నట్లు సామ్ స్వయంగా వెల్లడించింది. అడవిలో పులులు ఇతర అడవి జంతువులను దగ్గరగా వీక్షించేందుకు ఆమె అక్కడ తన విలువైన సమయం గడుపుతోంది. గత కొన్ని వారాలుగా.. సమంత రకరకాల వ్యాపకాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. లాక్ డౌన్ సమయంలో గచ్చిబౌళి ఇంటి రూఫ్ టాప్ పై వ్యవసాయం చేసి అదరగొట్టిన సామ్.. రూఫ్ టాప్ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన కాయగూరల్ని పండించవచ్చని కూడా సామ్ తెలిపింది. ఆరోగ్యం స్థిరమైన జీవనశైలికి సంబంధించి తన స్నేహితురాలు ఉపాసనతో కలిసి ప్రత్యేకించి యువర్ లైఫ్ డాట్ కాం ని సామ్ రన్ చేస్తోంది. అందులో గెస్ట్ లెక్చర్లు ఇస్తూ ఎంతో విలువైన విజ్ఞానాన్ని షేర్ చేసుకుంటోంది. ఇన్ని వ్యాపకాలు ఉండగా.. ఇటీవలే తన సొంత బట్టల బ్రాండ్ సాకిని ప్రారంభించి ఆశ్చర్యపరిచింది. కథానాయికగా కెరీర్ సంగతి చూస్తే.. ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 విడుదల కోసం ఆమె ఎదురుచూస్తోంది. ఇందులో తీవ్రవాది పాత్రలో సామ్ ఊహించని ట్విస్టు ఇస్తుందన్న గుసగుసలు ఇప్పటికే వినిపించాయి. మరోవైపు వరుసగా సినిమాల్లో నటించేందుకు సామ్ ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. విఘ్నేష్ శివన్‌తో ప్రాజెక్ట్ త్వరలోనే కొత్త షెడ్యూల్ కి ప్లాన్ చేస్తున్నారు.

# కట్టుబాట్లకు లొంగి హాలీవుడ్‌లో నంబర్ వన్ స్థానం వదులుకున్న తార



మాజీ విశ్వసుందరి ఐశ్వర్యరాయ్(47) స్టార్ డమ్ గురించి పరిచయం అవసరం లేదు. ఐష్ కెరీర్ జర్నీ ఎఫైర్ మ్యాటర్స్ గురించి ప్రత్యేకించి తెలియాల్సిందేమీ లేదు. ప్రతిదీ ఓపెన్ సీక్రెట్. 2004 నాటికే ఐష్ పెద్ద స్టార్. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ విజయాలు అందుకుంది. హమ్ దిల్ దే చుకే సనమ్- తాళ్- దేవదాస్- మొహబ్బతేన్ వంటి హిట్స్ ఇచ్చిన తరువాత ఐశ్వర్య రాయ్ బాలీవుడ్ లోనే ది బెస్ట్ స్టార్ గా ఎదిగారు. పరిశ్రమలో అందరు అగ్ర నిర్మాతలు.. దర్శకులతోనూ పని చేసిన క్రేజీ స్టార్. ఇక ఐశ్వర్యారాయ్ అందం గురించి అసలే చెప్పాల్సిన పనే లేదు. వయసు పెరిగే కొద్దీ అందం పెరుగుతోందే కానీ తరగడం లేదు. ఐశ్వర్య రాయ్ కి ఈ సంవత్సరంతో 47 ఏళ్ళు నిండాయి. అంటే 50కి చేరువైపోతోందన్న ఊహే కష్టంగా ఉంది అభిమానులకు. మాజీ మిస్ వరల్డ్ కేవలం ప్రముఖ బాలీవుడ్ నటి మాత్రమే కాదు హాలీవుడ్ లోనూ తన పేరు ఫేమస్. ప్రతి సంవత్సరం కేన్స్ రెడ్ కార్పెట్ మీద ఐశ్వర్య హంస నడకల గురించి చెప్పాల్సిన పనే లేదు. అంతర్జాతీయ సినిమాల్లో అగ్ర తారలతో కలిసి పనిచేసే అవకాశాల్ని ఐష్ తిరస్కరించకపోతే ఈపాటికే హాలీవుడ్ అగ్ర కథానాయికగా రాజ్యమేలేసేదే. కేవలం భారతీయ సాంప్రదాయం కట్టుబాట్లు ఐష్ మోకాలికి బంధం బిగించాయన్న సంగతి కూడా విధితమే. నిజానికి గురిందర్ చద్దా రొమాంటిక్ డ్రామా బ్రైడ్ అండ్ ప్రిజూడీస్‌తో ఐశ్వర్య తన హాలీవుడ్లోకి అడుగుపెట్టింది. ఆమె మొట్టమొదటి ఇంగ్లీష్ ప్రాజెక్ట్ తోనే హాలీవుడ్ క్రిటిక్స్ ని మెప్పించింది. జేన్ ఆస్టెన్ 1813 నవలకు బాలీవుడ్ తరహా అనుసరణకు విమర్శకులలో ప్రశంసలు దక్కాయి. మార్టిన్ హెండర్సన్- నవీన్ ఆండ్రూస్- నమ్రతా శిరోద్కర్- సోనాలి కులకర్ణిలతో సహా ఇంగ్లీష్ బాలీవుడ్ తారాగణాల కలయికతో ఈ చిత్రం ఇంగ్లీష్ మాట్లాడే ప్రేక్షకులకు చేరడమే కాదు... భారతీయ ప్రేక్షకుల్లోనూ పాపులరైంది. ఐశ్వర్య నటించిన ప్రోవోక్డ్ తన మొదటి విషాద డ్రామా చిత్రంగా పాపులరైంది. ఐశ్వర్య ది మిస్ట్రెస్ ఆఫ్ స్పైసెస్- ది పింక్ పాంథర్ 2 - ది లాస్ట్ లెజియన్ సహా కొన్ని ఆంగ్ల చిత్రాల్లోనూ మెరిసింది. కానీ బాలీవుడ్ లో ఆమె సాధించిన విజయాన్ని అక్కడ ప్రతిబింబించలేకపోయింది. అయినా అనేక ఇతర ప్రయత్నాలతో విదేశాలలో పేరు తెచ్చుకుంది. ప్రతియేటా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఐశ్వర్య భారతీయ నటుల గురించి ఎక్కువగా మాట్లాడి ఆకర్షిస్తుంది. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ ఆమె కొత్త స్థాయికి చేరుకుంది. ఐష్ కుమార్తె ఆరాధ్యతో కలిసి ఫ్రెంచ్ రివేరాకు వెళుతుంటుంది. ఐశ్వర్య తన హాలీవుడ్ వెంచర్లతో చర్చల్లోకి రావడమే కాదు.. తన జీవితంలో కొన్ని పెద్ద ఆఫర్లను తిరస్కరించినందుకు కూడా వార్తల్లో నిలిచింది. బ్రాడ్ పిట్ నటించిన ట్రాయ్ ఆఫర్ తొలిగా ఐసూదే. కానీ కొన్ని సన్నివేశాలను చిత్రీకరించడానికి సౌకర్యంగా లేనందున ఆమె తిరస్కరించింది. ఈ పాత్ర చివరకు రోజ్ బైర్న్ కు వెళ్ళింది. బ్రాడ్ ఒకసారి ఐష్ తో కలిసి పనిచేయాలనుకుంటున్నాను అని ఎంతగానో తపించినా నో ఛాన్స్ అనేయడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. బ్రాడ్ మాత్రమే కాదు.. విల్ స్మిత్ కూడా ఐశ్వర్యతో కలిసి పనిచేయలేకపోయాడు. అతను ఆమె హిచ్... సెవెన్ పౌండ్స్ .. టునైట్ హి కమ్స్ వంటి ప్రాజెక్టులను ఆఫర్ చేశాడు. కాని ఆమె నటించేందుకు అంగీకరించలేదు. టునైట్ హి కమ్స్ లో పనిచేసే అవకాశాన్ని తిరస్కరించాల్సి వచ్చింది. కుటుంబ కట్టుబాట్ల కారణంగా చాలా చాలా వదులుకోవాలని ఐష్ నిర్ణయించుకున్నారని కథనాలొచ్చాయి.

# బిబి3లో బాలయ్యకు జోడీగా సీత?



బాలకృష్ణ.. బోయపాటిల కాంబోలో రూపొందుతున్న మూడవ సినిమా కోసం నందమూరి ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన సింహా మరియు లెజెండ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. దాంతో ఈ సినిమా వారి కాంబోలో హ్యాట్రిక్ గా నిలుస్తుందని అంతా నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమాను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలని భావించినప్పటికి కరోనా కారణంగా సినిమా ఏడు ఎనిమిది నెలలుగా షూటింగ్ నిలిచి పోయింది. ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటిస్తున్నారు అనే విషయమై చాలా రోజులుగా చర్చ జరుగుతూనే ఉంది. బాలీవుడ్ హీరోయిన్ ను తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఆమధ్య ఒక మలయాళ హీరోయిన్ ఎంపిక అయ్యిందని కూడా వార్తలు వచ్చాయి. కాని మళ్లీ ఇప్పుడు తెలుగు అమ్మాయి అంజలిని ఈ సినిమా కోసం ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కోసం కొత్త అమ్మాయిని తీసుకు వస్తానంటూ చెప్పిన బోయపాటి మళ్లీ అంజలితో చర్చల నేపథ్యంలో ఇద్దరు ముద్దుగుమ్మలు ఈ సినిమాలో నటింపజే యనున్నాడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బాలయ్యతో గతంలోనే అంజలి నటించింది. మరోసారి ఆయనకు జోడీగా నటించేందుకు సిద్దం అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో ఇద్దరు హీరయిన్స్ నటిస్తే అంజలి సెకండ్ హీరోయిన్ గా కనిపించే అవకాశం ఉంది. బోయపాటి సినిమాల్లో హీరోయిన్స్ ను కాస్త ఎక్కువగా ఏడిపిస్తాడు. మరి అంజలిని బోయపాటి ఈ సినిమాలో ఎంతగా ఏడిపిస్తాడో చూడాలి.

# జిగి బిగి అందాలు ఎర వేయకలా



ఏదో అలా ఆచేతనంగా జిగి బిగి అందాలను ఎర వేసేస్తే కుర్రకారు ఊరుకుంటారా? ఒకటే కొంటెగా కామెంట్లతో చెలరేగుతున్నారు. డెనిమ్ నిక్కరులో నిధి అందాల దుమారం మామూలుగా లేదు అంటూ తెగ ఇదైపోతున్నారు. కాంబినేషన్ టాప్ తో అందాల నిధి అదరహో అంటూ కవితలు అల్లేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో కుర్రకారు కంటికి కునుకు పట్టనీకుండా చేస్తోంది. అంతర్జాలంలోనూ జోరుగా వైరల్ అయిపోతోంది. ఇక నిధి కెరీర్ సంగతి చూస్తే గల్లా వారి వారసుడి డెబ్యూ సినిమాలో నాయికగా నటించే ఆఫర్ వచ్చినా ఎందుకనో ఆ ప్రాజెక్ట్ లేటెస్ట్ అప్ డేట్ ఏదీ ఇటీవల వినిపించలేదు. అలాగే భూమి అనే భారీ చిత్రంతో పాటు ఈశ్వరన్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటిస్తోంది. అయితే ఇస్మార్ట్ శంకర్ సక్సెసైనా తెలుగులో ఎందుకనో ఈ అమ్మడికి సరైన ఆఫర్ అయితే రాలేదు.

# అప్పుడలా బిస్కెట్ వేసి.. ఇప్పుడిలా ఆఫర్ పట్టేసింది!!



మాళవిక మోహనన్.. వెండితెర ప్రేక్షకులకు ఈ పేరు ఇంకా కొత్తే అయినా సోషల్ మీడియాని ఫాలో అయ్యేవారికి మాత్రం మాళవిక ఓ హాట్ ఫేవరేట్. నిత్యం ఏదో ఒక వేడెక్కించే ఫోటోషూట్ తో నెటిజనుల్లో అటెన్షన్ ని క్రియేట్ చేయాలని చూస్తూ వుంటుంది. హాట్ హాట్ ఫొటోలే కాకుండా ఈ మధ్య హాట్ టాపిక్ తో విజయ్ ఫ్యాన్స్ ని రఫ్ఫాడించింది కూడా. ప్రస్తుతం మాళవిక మోహనన్ స్టార్ హీరో విజయ్ తో కలిసి మాస్టర్ మూవీలో నటిస్తోంది. ఖైదీ ఫేమ్ లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ త్వరలో విడుదల కాబోతోంది. ఇంతకుముందు మూవీకి సంబంధించిన కార్టూన్ విషయంలో గొడవకు దిగి రచ్చ చేసింది. దీంతో ఈ అమ్మడి పేరు గూగుల్ ట్రెండ్స్ లో నిలిచింది. నాటి నుంచి సోషల్ మీడియాలో మరింత స్పీడ్ పెంచేసింది మాళవిక. ప్రస్తుతం మాస్టర్ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న మాళవికకు తాజాగా బంపర్ ఆఫర్ లభించింది. రజనీ నటించిన పేట్ట చిత్రంతో తమిళ ఇండస్ట్రీకి పరిచయమైన మాళవిక మోహననకు తాజాగా ఆయన అల్లుడు ధనుష్ తో కలిసి నటించే అవకాశం దక్కింది. సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్ పై నిర్మించబోతున్న ఈ చిత్రాన్ని కార్తీక్ నరేన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధనుష్ నటిస్తున్న 43వ చిత్రమిది. ఇందులో అవకాశం దక్కడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది మాళవిక. ప్రతీ ఇండస్ట్రీలోని ఉత్తమ నటీనటులతో నటించాలని ప్రతీ ఒక్కరికీ వుంటుంది. తమళ్ లో నేను చేయబోయే తదుపరి చిత్రం గురించి తెలియజేయడానికి ఎంతో ఎగ్జైటింగ్గా వుంది అంటోంది మాళవికా మోహ నన్. అన్నట్టు సంక్రాంతి సమయంలో ధనుష్ సరసన నటించాలనుందని అప్పట్లో పబ్లిక్ లోనే ప్రకటించి షాకిచ్చింది. ఇప్పుడిలా తెలివిగా కోరుకున్న ఆఫర్ పట్టేసింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com